RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :353 ఆదివారం , ఏప్రిల్ 19, 2026, పేజీలు -20 వెల :5/-

## భూముల మార్కెట్ విలువ పెంచే ప్రతిపాదన



తెలంగాణ పత్రిక ప్రతినిధి

త్వరలోనే భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు భూముల ధరల పెంపు జరగలేదని, త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో కొత్త పాలసీ తీసుకురావడానికి కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంత్రి చెప్పారు. - మిగతా2లో

## మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

### మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వం పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. - మిగతా2లో



## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన - మిగతా2లో



## మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

### కేబినెట్ భేటీలో ప్రధాని మోడీ సూచన



తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో- మిగతా2లో

## స్కూల్ పరిసరాల్లో సిగరెట్, గుట్కా నిషేధం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆపరేషన్ సేఫ్ స్కూల్ పేరుతో విద్యా సంస్థల దగ్గర ఉండే పాన్ షాపుల వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్, స్పెషల్ టీం, ఎచ్ న్యూ మొత్తం 5000 మంది సిబ్బంది ఈ రైడ్స్‌లో పాల్గొన్నారని పేర్కొన్నారు. విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో ఉన్న 500కు పైగా పాన్ షాపుల్లో - మిగతా2లో



## మహిళా బిల్లు పై నిరసనలకు పిలుపు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు పిలుపునివ్వడంతో శనివారం ఉదయాన్నే రాంచందర్‌రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గృహ నిర్బంధం చేశారు. లోక్ సభలో శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందంటూ రేవంత్ ఇంటి ముట్టడికి బీజేపీ సిద్ధమైంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. మరోవైపు పోలీసులు తనను నిర్బంధించడం పై ఆయన ఆగ్రహించారు. నారీ శక్తికి ద్రోహం చేసిన - మిగతా2లో



## తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బ తీసిన తేజస్వీసూర్య

తెలంగాణ పత్రిక ప్రతినిధి

బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 - మిగతా2లో



## డీలిమిటేషన్‌కు మహిళా బిల్లు ముసుగు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పార్లమెంట్‌లో దక్షిణ భారతదేశ ప్రాధాన్యాన్ని తగ్గిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఇప్పటికే 2023 లో ఆమోదించిందని, ఆ బిల్లు కు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియతో ముడి - మిగతా2లో



## పులి బయటకు వస్తే..ఎన్ని మేకలన మింగిందో చెబుతాం

తెలంగాణ పత్రిక ప్రతినిధి


పులి బయటకు వస్తే సంగతి చెబుతామని పరోక్షంగా కెసిఆర్ ను ఉద్దేశించి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. పులి ఎన్ని మేకలు తిన్నదో చెబుతామని.. పులి ఎన్ని ఆవులను మింగిందో చెబుతామని పేర్కొన్నారు. పులి ఆసరా తీసుకొని ఎన్ని పిల్లులు లాభపడ్డాయో బయట పెడుతామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాలలో - మిగతా2లో



## దేశవ్యాప్తంగా మహిళలను ఏకం చేస్తాం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించి, మహిళల హక్కులను విపక్షాలు కాల రాశాయని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మహిళలు కదం తొక్కుతున్నారని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దక్షిణాది ప్రజలు కాంగ్రెస్, ప్రాంతీయ - మిగతా2లో



## భూముల మార్కెట్ విలువ పెంచే ప్రతిపాదన

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు భూముల ధరల పెంపు జరగలేదని, త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో కొత్త పాలసీ తీసుకురావడానికి కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంత్రి చెప్పారు. అలాగే కేబినెట్ విస్తరణపై చర్చ జరుగుతోందని, అది విడతల వారీగా జరిగే అవకాశం ఉందని తెలిపారు.ధరణి పోర్టల్‌కు సంబంధించిన సమస్యలను 'భూ–భారతి' ద్వారా పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. చిట్‌చాట్‌లో పలు కీలక అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భూముల ధరల పెంపు, రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు, రెవెన్యూ పాలసీ వంటి విషయాలపై స్పష్టత ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ, భూముల రిజిస్ట్రేషన్‌ను మ్యాప్‌తో అను సంధానం చేస్తూ ఈ నెల 20వ తేదీ నుంచి కొత్త విధానం ప్రారంభమ వుతుందని చెప్పారు. మ్యాప్‌తో కూడిన తొలి రిజిస్ట్రేషన్ పాలేరు ప్రాంతంలో ప్రారంభం కానుందని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ కూడా త్వరలోనే చేపడతామని పేర్కొన్నారు. సమ్మర్ తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరిగే అవకాశముందని ఆయన తెలిపారు. అసైన్డ్ భూముల పై వచ్చిన ఫిర్యాదులను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే నాలుగు రకాల ఫిర్యాదులను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. ఏ శాఖ ఎవరికీ శాశ్వతం కాదని, శాఖలపై ఆశలు పెట్టుకోవడం సహజమని మంత్రి వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో తనపై ప్రతిపక్షం విమర్శలు చేసినప్పుడు ఇతర మంత్రులు తనకు మద్దతుగా నిలిచారని తెలిపారు.

## మహిళా బిల్లు పై నిరసనలకు పిలుపు

-మొదటిపేజీ తరువాయి

లోక్ సభలో శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుం దంటూ రేవంత్ ఇంటి ముట్టడికి బీజేపీ సిద్ధమైంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. మరోవైపు పోలీసులు తనను నిర్బంధించడంపై ఆయన ఆగ్రహించారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టేది లేదని రాంచందర్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరికి నిరసనగా ఈరోజు దేశ వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చామన్నారు. పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేశారని, అయినా తమ పార్టీ శ్రేణులు, నాయకులు రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తారని హెచ్చరించారు. దేశంలో ఇంకా రాచరిక పాలన కావాలని కాంగ్రెస్ భావిస్తోందని మండిపడ్డారు. ఒక్క ముస్లిం సమాజానికి మేలు చేసేందుకు ఈ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు, తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాలని అన్నారు.

## దేశవ్యాప్తంగా మహిళలను ఏకం చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మహిళలు కదం తొక్కుతున్నారని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దక్షిణాది ప్రజలు కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలకు బుద్ధి చెబుతారని అన్నారు. మోదీకి ఆదరణ పెరుగు తుంది, భాజపా బలపడుతుందనే బిల్లును అడ్డుకున్నారు. మహిళలను చట్ట సభల కు రాకుండా అడ్డుకున్నారు. దక్షిణాదికి అన్యాయం జరగదని చెప్పినా సాంకేతిక కారణాలతో మహిళా బిల్లును అడ్డుకున్నారు. దేశవ్యాప్తంగా మహిళలను ఏకం చేసి కాంగ్రెస్, విపక్షాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం. డీలిమిటేషన్, 131వ రాజ్యాంగ సవరణ బిల్లుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదనను ఒక్క ఎంపీ కూడా పార్లమెంట్‌లో ప్రస్తావించలేదని లక్ష్మణ్ అన్నారు.

## పులి బయటకు వస్తే..ఎన్ని మేకలన మింగిందో చెబుతాం

-మొదటిపేజీ తరువాయి

పులి ఆసరా తీసుకొని ఎన్ని పిల్లులు లాభపడ్డాయో బయటపెడుతామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాలలో పాల్గొననున్న మీటింగ్‌పై మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పులి ఏం చేసిందో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన అన్ని విషయాలు బయటపెడతామని హెచ్చరించారు. శనివారం గాంధీభవన లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్రనే లేదని మహేశ్ గౌడ్ విమర్శలు చేశారు. బీజేపీ ఎంపీలు యాక్సిడెంటల్ లీడర్స్ అని ఆక్షేపించారు. మతాల మధ్య చిచ్చు, కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్ప బీజేపీ ఎంపీలకు ఏం తెలియదని సెటైర్లు గుప్పించారు. కర్ణాటక ఎంపీ తెలంగాణను కించపరిస్తే రాష్ట్ర బీజేపీ ఎంపీలు నిద్ర పోయారా.. అని ధ్వజమెత్తారు. నలభై ఏళ్లలో కిషన్‌రెడ్డి ఒక్క బీసీ నాయకుడి నైనా తయారు చేశారా..? అని ప్రశ్నించారు.మహిళా సాధికారతపై కాంగ్రెస్, బీజేపీకి చాలా తేడా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు.

## డీలిమిటేషన్‌కు మహిళా బిల్లు ముసుగు

-మొదటిపేజీ తరువాయి

మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఇప్పటికే 2023లో ఆమోదించి ఒదని, ఆ బిల్లుకు నియోజకవర్గాల పునర్విభజన పక్రియతో ముడిపెట్టాల్సిన అవసరమే లేదని వ్యాఖ్యానించారు. నియోజక వర్గాల పునర్విభజనకు 2011 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకున్నా, తాజా జనాభా గణనను ప్రాతిపదికగా తీసుకున్నా దక్షిణ భారతదేశం తీవ్రంగా నష్టపోతుందని కేటీఆర్ అన్నారు. ఈ విషయం కేంద్రంలోని పాలకులకు కూడా బాగా తెలుసని చెప్పారు. రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీని తాజా బిల్లు పొందలేదని స్పష్టంగా తెలిసినప్పటికీ, మోదీ ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిందని విమర్శించారు. పార్లమెంటులో దక్షిణ భారతదేశ గళాన్ని అణచివేస్తున్న తీరుపై బిఆర్ఎస్ తరపున తాము తీవ్ర ఆందోళనను, నిరసనను వ్యక్తంచేస్తున్నామని కేటీఆర్ చెప్పారు. మహిళా రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు ఇప్పటికే ఆమోదం పొందింది కాబట్టి, ఈ దేశ మహిళలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలనుకుంటే ప్రస్తుతం ఉన్న 543 స్థానాలతోనే అమలు చేయవచ్చని చెప్పారు. పార్లమెంటు లో దక్షిణ భారతదేశానికి ప్రస్తుతం 24 స్థానాలు ఉన్నాయని, ఆ 24 శాతం స్థానాలు యథాతథంగా కొనసాగేలా చూడాలని అన్నారు.

# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

-మొదటిపేజీ తరువాయి

మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయి ందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకో వాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు.

# బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బిజీబిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామిక విజన్ డాక్యుమెంట్ ను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా ఈవీ బ్యాటరీ తయారీ కేంద్రం ఏర్పాటుకు విన్నవించారు. ఆటో, రక్షణ రంగాల ఉత్పత్తులు, రోబోటిక్స్ తయారీకి ప్రత్యేక పార్కుల కోసం ప్రతిపాదించారు ముఖ్యమంత్రి. 2034 నాటికి హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కేంద్రం సహకారం కోరారు. ఆధునిక పరిశ్రమలకు అనుగుణంగా జాతీయ స్థాయి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కుమార స్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే వయనాడ్ ఎంపీ,కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు. 'దక్షిణాది రాష్ట్రాలను ఏకీకృతం చేయడంలో నా కృషిని ప్రియాంక గాంధీ అభినందించారు' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

-మొదటిపేజీ తరువాయి

ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298–230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ. 13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే.

## స్కూల్ పరిసరాల్లో సిగరెట్, గుట్కా నిషేధం

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్,స్పెషల్ టీం, ఎచ్ న్యూ మొత్తం 5000 మంది సిబ్బంది ఈ రైడ్స్‌లో పాల్గొన్నారని పేర్కొన్నారు. విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో ఉన్న 500కుపైగా పాన్ షాపుల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించామని తెలిపారు. విద్యాసంస్థలకు 100 మీటర్లలోపు పొగాకు ఉత్పత్తులు విక్రయించ కూడదని సీపీ సజ్జనార్ ఆదేశించారు. అలా విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు పాన్ షాప్ నిర్వాహకులపై కేసులు నమోదు చేశామని.. తీరు మార్చుకోకపోతే తీవ్రమైన చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. స్కూలు పరిసరాలు పొగాకు రహితంగా ఉండాలని సూచించారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నారని తమకు పలు ఫిర్యాదులు అందుతున్నాయని ప్రస్తావించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల భవిష్యత్తుపై ఆందోళన చెంది తమకు ఫిర్యాదులు చేశారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. తమ పోలీస్ సిబ్బంది కూడా డికాయ్ ఆపరేషన్ నిర్వహించారని.. పొగాకు ఉత్పత్తులు స్కూల్ విద్యార్థులకు అమ్ముతున్నట్లు తమ విచారణలో తేలిందని చెప్పుకొచ్చారు. స్కూళ్ల వద్ద కొన్ని రోజుల నుంచి నిఘా పెట్టామని.. ఈరోజు ఐదు వేలమంది పోలీసులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. పొగాకు ఉత్పత్తులను విద్యార్థులు తీసుకోవడం మొదలుపెడితే.. డ్రగ్స్ వైపు మళ్లే అవకాశం ఉంటుందని అన్నారు. వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో బ్యాన్ అయిన పాన్ మసాలాలు, గుట్కాలు వంటివి ఎవరైనా అమ్ముతున్నారా అనే విషయాలపై ఆరా తీశారు. కొన్ని పాన్ షాపుల్లో నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న వస్తువులను సీజ్ చేశారు పోలీసులు. లోకల్ వస్తువులకు బ్రాండెడ్ ముద్ర వేసి అమ్ముతున్న కొన్నింటిని.. అదే విధంగా ఈ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

## తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బ తీసిన తేజస్వీసూర్య

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయట పడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత్ – పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరి చారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడు తున్నాయని విమర్శించారు. ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. రాజకీయల్లో విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు.మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ... మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

# రక్త దానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం

**-రక్తదాతల సేవ స్ఫూర్తి అభినందనీయం.**
**-జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ దివాకర టి.ఎస్.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 18:






రక్తదానం చేయడం ద్వారా నిండు ప్రాణాలను కాపాడవచ్చుని, రక్తదాతల సేవ స్ఫూర్తి ప్రశంసా నియమని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. శనివారం ములుగు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ -టి జి ఓ అసోసియేషన్, టీఎన్జీవో యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ దేవాలయ సమీపంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు ఒక నిండు ప్రాణాన్ని నిలబెడుతుందని, రక్తదానం అనేది కేవలం ఒక కార్యక్రమంగా చూడకూడదని, అది ఒక గొప్ప సామాజిక సంస్కృతిగా మారాలని ఉద్ఘాటించారు. జీవితాలను కాపాడే మహత్తర సేవలో భాగంగా ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తం అందుబాటులో ఉండడం అత్యవసర చికిత్స లలో ఎంతో కీలకమని, ముఖ్యంగా ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య సేవల సమయంలో రక్తదానం ప్రాణదాతగా నిలుస్తుందని అన్నారు. జిల్లాలోని ప్రజలు,ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువత, పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావులు రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డి ఆర్ డి ఓ చంద్రశేఖర్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, ఉద్యోగ సంఘ ప్రతినిధులు, యువత, వైద్య బృందం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ వినియోగంతో పనితీరులో వేగం, సామర్థ్యం పెరుగుతుంది

**-ఏఐ సాంకేతికతను ప్రతి ఒక్కరూ అవలంబించాలి**
**-సాంకేతిక పరిజ్ఞానంతో సేవల నాణ్యతను మెరుగుపరచాలి**
**-శిక్షణలను సద్వినియోగం చేసుకుని పనిలో ప్రతిఫలింపజేయాలి**
**-ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా,సమర్థవంతంగా అందించాలి**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక )






ఏఐ సాంకేతికత వినియోగం ద్వారా ప్రభుత్వ పనితీరులో వేగం, సామర్థ్యం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ప్రతి అధికారి, సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించి తమ పనిని మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శనివారం జిల్లాలో నిర్వహించిన ఏఐ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నూతన సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం ద్వారా పనుల్లో వేగం పెరగడంతో పాటు సమయాన్ని ఆదా చేయవచ్చుని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఏఐ వంటి ఆధునిక సాంకేతికతను నేర్చుకుని, తమ దైనందిన విధుల్లో అమలు చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలను కేవలం హాజరు పరిమితంగా కాకుండా, అందులో నేర్చుకున్న విషయాలను పనిలో ప్రతిఫలింపజేయాలన్నారు. ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు త్వరితగతిన, నాణ్యమైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.శిక్షణ కార్యక్రమాలకు సమయపాలనతో హాజరై, పూర్తి స్థాయిలో పాల్గొనాలని, నేర్చుకునే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు , కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ ,సంబంధిత అధికారులు,అన్నీ శాఖల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# తెలంగాణ గౌరవంపై దాడి... శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ ఘాటు నిరసన

**-తేజస్వి సూర్య వ్యాఖ్యలపై బీజేపీకి హెచ్చరికలు...**
**'ప్రతిఘటనే మా సమాధానం**

రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లిఏప్రిల్18 (తెలంగాణ పత్రిక)






తెలంగాణ ఆవిర్భావాన్ని కించపరిచేలా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు నిరసనగా, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ఘాటు నిరసన కార్యక్రమం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ఆందోళనలో పార్టీ శ్రేణులు భారీగా పాల్గొని బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చందానగర్ బస్ స్టాప్ వద్ద ఉదయం ప్రారంభమైన ఈ నిరసన కార్యక్రమం మధ్యాహ్నం వరకు కొనసాగింది. నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పిలుపుతో, యువ నాయకుడు కట్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సమీకృతమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ నేతలు, తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరుల గౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించారు. "తెలంగాణ గౌరవాన్ని అవమానించే ప్రతి ప్రయత్నాన్ని తిప్పికొడతాం... మౌనం కాదు, పోరాటమే మా మార్గం" అంటూ బీజేపీపై కఠిన హెచ్చరికలు జారీ చేశారు. బీజేపీ పార్టీ ఒక వైపు తెలంగాణలో రాజకీయ లాభాలు ఆశిస్తూ, మరో వైపు రాష్ట్ర ఆవిర్భావాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం ద్వంద్వ వైఖరి కాదా? అని ప్రశ్నించిన కాంగ్రెస్ నేతలు, తెలంగాణ బీజేపీ నాయకులు వెంటనే తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం సందర్భంగా బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు వెల్లువెత్తగా, ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులో ఉంచారు. ఈ కార్యక్రమం కేవలం నిరసన మాత్రమే కాదని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే పోరాటానికి ఇది ఆరంభమని కాంగ్రెస్ శ్రేణులు స్పష్టం చేశాయి. శేరిలింగంపల్లి నుంచి ప్రారంభమైన ఈ నిరసన రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి..

# కాంగ్రెస్ మిత్రపక్షాలకు వ్యతిరేకంగా కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన బిజెపి నాయకులు





గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18

భారతీయ జనతా పార్టీ మహిళా సాధికారత కోసం నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం నారి శక్తివంతం శక్తి వంద్దన్ 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టగా కాంగ్రెస్ మిత్ర పక్షాలు ఆ బిల్లులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ గంభీరావుపేట బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని రోడ్డుపై బైఠాయించి వినూత్న నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు లాంటి చారిత్రాత్మక నిర్ణయాన్ని వ్యతిరేకించడం అంటే మహిళల సాధికారతను అడ్డుకోవడమే. దశాబ్దాలుగా మహిళలు రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం కోసం పోరాడుతుంటే, విపక్షాలు మాత్రం తమ స్వార్థ రాజకీయాల కోసం ఈ బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం మాటల్లో మహిళా సాధికారత అని చెప్పుకుంటూ, చేతల్లో మాత్రం వ్యతిరేకించడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడానికి తీసుకొచ్చిన ఈ బిల్లును అడ్డుకోవడం అంటే సమాజ ప్రగతిని అడ్డుకోవడమే ఇప్పటికైనా విపక్షాలు తమ కుటీర రాజకీయాలను పక్కనబెట్టి మహిళల హక్కులను గౌరవిస్తూ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని లేనిచో మహిళలే కాంగ్రెస్ పార్టీ వారి మిత్ర పక్షాలకు ప్రజలు ప్రజాక్షేత్రంలో తీర్పు ఇస్తూ ప్రజాస్వామ్యంలో వారికి తగిన సమాధానం చెబుతుందని అన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట అంటే మడమ తిప్పని నాయకుడు మహిళల బిల్లును రానున్న రోజులలో ఆమోదం వరకు వదిలి పెట్టడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తఫానగర్ సర్పంచ్ బండ సుకన్య పొన్నాలపల్లి సర్పంచ్ పొన్నాల మహేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జమున కోడె స్వప్న సీనియర్ నాయకులు పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ నాయకులు సర్వోత్తమ్ బండ దేవయ్య కృష్ణ కాంతి యాదవ్ దేవేందర్ యాదవ్ చంద్రం యాదవ్ ప్రశాంత్ రావు మల్లేష్ గౌడ్ నవీన్ మధు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ క్రమశిక్షణకు ప్రతీక

**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18

జగిత్యాల పట్టణంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ముకేశ్ కన్నా ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ విజయాల్లో సేవాదళ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పార్టీ క్రమశిక్షణకు కాంగ్రెస్ సేవాదళ్ మారుపేరని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు చురుకుగా పని చేయాలని పిలుపునిచ్చారు.డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ, సేవాదళ్ కార్యకర్తలు అంకితభావంతో పని చేస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు గిరి నాగభూషణం, పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, పీసీసీ సెక్రటరీ బండ శంకర్, మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మన్సూర్, ద్యావనపల్లి రాజేందర్, బోగ నాగభూషణం, ఉష కోల గంగాధర్, కమాటాల జగదీష్, వినోద్, గట్ల ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందం మండల అధ్యక్షులు ఎండి బాబుమీయ**



ఆత్మకూరు: ఏప్రిల్ 18,( తెలంగాణ పత్రిక):

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్రస్థాయి విస్తృత కార్యకర్తల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ అధ్యక్షతన హైదరాబాద్ తార్నాకలోని కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి ఆత్మకూరు--దామెర ఉమ్మడి మండలాల నుండి ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్ కార్యాచరణపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్సడ్ల సదానందం, మండల అధ్యక్షుడు ఎం.డి. బాబు మియా, పోలేపాక ఆరోగ్యం, గడ్డం సదానందం, తోట బాబురావు, కుంట మల్లరాజు, ఇటిక్యాల బాబురావు, గడ్డం రమేష్, పోలేబోయిన ప్రభాకర్, బలభద్ర కిషోర్, దండు భాస్కర్, భాషబోయిన సాగర్, మంద రవి, పెరుక వేణు, సారా రాజు, వంగర సమ్మయ్య, పెరుమాళ్ల స్వామి, అడిదెల రామచంద్ర రెడ్డి, నాగెల్లి స్వామి, నత్తి దేవేందర్, పెరుమాళ్ల అనిల్ కుమార్, పెరుమాళ్ల ఇమ్మానియేల్, పులిచేరి పైడి, గజ్జల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ను కలిసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 18 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ సురేష్‌ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల నాయకులు మోగిళ్ల బాబు, ఓల్లాల రమేష్, గుడెల్లి హరీష్, సిరివెన్నెల తదితరులు తహసీల్దార్‌ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. మండల అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయడం, ప్రజా సమస్యలకు త్వరిత పరిష్కారం అందించడం కోసం పరస్పర సహకారంతో పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. తహసీల్దార్ సురేష్ కూడా ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని సమర్థవంతంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# మల్కారంలో భారీ అక్రమ షెడ్డు నిర్మాణం

రాజేంద్రనగర్ ప్రతినిధి ఏప్రిల్ 18 తెలంగాణ పత్రిక.




రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మల్కారం గ్రామ పంచాయతీ పరిధిలో భారీ అక్రమ నిర్మాణ షెడ్డు నిర్మాణం చేపడుతున్న అధికారులు మాత్రం తమకు తెలియనట్టు వ్యవహరిస్తుండడం పట్ల స్థానిక ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. 111 జీవో పరిధిలో భారీ అక్రమ నిర్మాణ షెడ్లకు అనుమతులు లేకున్న అధికారుల అండదండలతో భారీ ఎత్తున నిర్మాణాలు చేపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న ఈ అక్రమ నిర్మాణ షెడ్లపై వెంటనే చర్యలు తీసుకొని కూల్చివేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## పాలమాకుల- ముచ్చింతల రోడ్డు పనులను ప్రారంభించండి

-జెడి రమేష్

రాజేంద్రనగర్ ప్రతినిధి ఏప్రిల్ 18 తెలంగాణ పత్రిక.




రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల నుండి ముచ్చింతల వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం 2015 వ సంవత్సరములో అప్పటి రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కానీ ఆ రోడ్డు పనులు నేటికీ ప్రారంభం కాకపోవడంతో గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు జెడి రమేష్ వెంటనే రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించాలని కోరారు . అటువైపుగా వెళ్లే వాహనదారులకు రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని, వెంటనే రోడ్డు నిర్మాణ పనులను చేపట్టి బిటి రోడ్డు నుఅందుబాటులోకి తీసుకురావాలని కోరారు .

## గడపలోపలే కులం గడప దాటితే హిందువులం

-ఐక్యతే ఆయుధం సమాజమే శక్తి
-శ్రీ సీతారామ హిందూ సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక 18 ఏప్రిల్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామ దేవాలయంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ చేతుల మీదుగా శ్రీ సీతారామ హిందూ సమ్మేళన కరపత్రం ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ తేదీ 21/04/2026 మంగళవారం రోజున సాయంత్రం4 గంటలకు మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో శ్రీ సీతారామ హిందూ సమ్మేళన కార్యక్రమం కలదు ఇట్టి కార్యక్రమం అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరపబడుతుందని తెలిపారు కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ కోడె రమేష్ బండ దేవయ్య పత్తి స్వామి దేవసాని కృష్ణ కృష్ణ కాంత్ యాదవ్ కుక్కు దేవేందర్ అక్క పెళ్లి బాలయ్య ఎక్కల దేవి చంద్రం ఎక్కల దేవి జమున గంట అశోక్ శనిగరం సర్వోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 న జగిత్యాలలో కేసీఆర్ భారీ బహిరంగ సభ

-ఈ సభలో బిఆర్ఎస్ లో చేరనున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి..?

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18



ఈనెల 20వ తేదీన జగిత్యాలలో బి.ఆర్.ఎస్ అధినేత కేసిఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుంది.ఈ సభలో ఇటీవలే కాంగ్రెస్ నుండి రాజీనామా చేసిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరనున్నట్లు తెలుస్తుంది..ఈ సభలో గత రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీకి ఎదురవుతున్న వ్యతిరేకత, బిఆర్ఎస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సభలో కెసిఆర్ ఏం మాట్లాడతారో అని పార్టీ శ్రేణుల్లో, ప్రజల్లో సర్వత్ర ఆసక్తి నెలకొంది.సభాస్థలిని పరిశీలించడానికి ఈరోజు జగిత్యాల కి హరీష్ రావు, కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఎల్ రమణ, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, దావ వసంత ఇతర బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు.

## ఇస్రో యువిక 2026 కు ఆత్మకూరు విద్యార్థి ఎంపిక

ఆత్మకూరు: ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక):



ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ నిర్వహిస్తున్న యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం (యువిక)--2026 కార్యక్రమానికి హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని ఎం.జే.పీ పెద్దాపూర్ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని దయ్యాల సహస్ర ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతిభావంతులైన విద్యార్థుల ఎంపికలో భాగంగా సహస్ర ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సహస్రకు అంతరిక్ష శాస్త్రం, ఉపగ్రహ సాంకేతికత తదితర అంశాలపై ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో 15 రోజులపాటు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. విద్యార్థిని సాధించిన విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## హిందూ సమాజానికి విశ్వ గురు పిలుపు ఐక్యతే శక్తి, విశ్వగురువే లక్ష్యం!

-నిద్రలేచే సమయం వచ్చింది
-హిందూ శక్తి ఏకమైతే ప్రపంచమే మారుతుంది!

రంగారెడ్డిజిల్లా,శేరిలింగంపల్లిఏప్రిల్18(తెలంగాణ పత్రిక)

దేశం మారాలంటే ముందు సమాజం మారాలి. సమాజం బలపడాలంటే హిందూ ఐక్యత తప్పనిసరి! ఈ స్పష్టమైన సందేశంతో హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఘోషించారు. ఇది సాధారణ సమావేశం కాదు. హిందూ సమాజ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పే మహా వేదికగా దీన్ని రూపొందిస్తున్నారు. మనమంతా హిందువులం. అదే మన అనుబంధం, అనే నినాదం ఇప్పుడు కేవలం మాట కాదు ఒక ఉద్యమం. శతాబ్దాలుగా ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిన హిందూ ధర్మం, సంస్కృతి ఇప్పుడు మళ్లీ తన అసలైన శక్తిని ప్రదర్శించే దశకు చేరుకుంది. ఈ సమ్మేళనం అదే శంఖారావం! హిందూ ధర్మం అంటే కేవలం పూజలు, ఆచారాలు కాదు. అది జీవన విధానం, అది సంస్కృతి, అది స్వాభిమానం! ఈ విలువలను కాపాడుకోవడం మాత్రమే కాదు భవిష్యత్ తరాలకు గర్వంగా అందించడం ప్రతి హిందువు కర్తవ్యం అని నిర్వాహకులు గట్టిగా హెచ్చరిస్తున్నారు. సమాజంలో విభజనలు సృష్టించే శక్తులపై ఐక్యతతో సమాధానం చెప్పాల్సిన సమయం ఇదే. యువతలో చైతన్యం రగిలించాలి. దేశభక్తిని మళ్లీ ప్రజ్వలింప చేయాలి. హిందూ సమాజం ఒకే శక్తిగా నిలబడాలీ అదే ఈ సమ్మేళనం లక్ష్యం. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు ఒక సంకల్పం. ఒక గర్జన. ఒక మార్పుకు నాంది! దేశం బలపడాలంటే హిందూ సమాజం బలపడాలి. హిందూ సమాజం బలపడాలంటే ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ప్రతి హిందువూ ఈ మహాసమ్మేళనంలో పాల్గొనాలి. ఐక్యంగా నిలబడి మన శక్తిని ప్రపంచానికి చూపించాలి. మన సంస్కృతి, మన గౌరవం, మన భవిష్యత్తు కోసం ఇది ఒక నిర్ణాయక క్షణం! ఇది కేవలం ఆహ్వానం కాదు ఒక ఉద్యమానికి పిలుపు!.హిందూ ఐక్యతే భారత భవిష్యత్తు.ఆ భవిష్యత్తును నిర్మించేది మనమే!.. అదే మనము రేపటి తరాలకు ఇచ్చే వికసించిన భారతం..




# పిల్లల్ని సురక్షితంగా గమ్యం చేర్చాలి

-పాఠశాల బస్ డ్రైవర్లకు అవగాహన...
-పాపన్నపేట ఎస్సై సార శ్రీనివాస్ గౌడ్......

పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 18:(తెలంగాణ పత్రిక )

రోడ్డు భద్రత నియమాలు పాటించి ,పాఠశాల విద్యార్థులను సురక్షితంగా గమ్యం చేర్చాలని పాపన్నపేట ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన. ప్రగతి ప్రణాళిక లో భాగంగా అర్రేవ్ అ లీవ్" కార్యక్రమం ద్వారా బస్సు డ్రైవర్లు, పాఠశాల సిబ్బందికి భద్రత, నియమాలు, నిబంధనల పై అవగాహన కల్పించారు వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు.. ఫుట్ పాత్ ప్రయాణం చేయకుండా. ఎంట్రీ డోర్ మూసిన తర్వాతే బస్సు కదిలించాలన్నారు... పిల్లలు బస్సు దిగిన తర్వాత బస్సు అటెండర్లు జాగ్రత్తగా రోడ్డు క్రాస్ చేయించాలన్నారు.. ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు



జరిగితే ప్రతి పౌరుడు బాధ్యతగా 108 సమాచారం అందించి గోల్డెన్ అవర్ లో బాధితులను హాస్పిటల్ కి చేరేలా చూడాలన్నారు.. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణ కవచంల ఉంటుందని అందువల్ల ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తోపాటు సీటు బెల్టు ధరించాలన్నారు. ఎవరికి వాళ్లు స్వతహాగా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చున్నారు. ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ . మైనర్లు. డ్రైవింగ్, ఓవర్ టేకింగ్, టర్నింగ్ పాయింట్ వద్ద క్రాసింగ్ లు చేయడంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి వాహనదారుడు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా.. కరస్పాండెంట్ ని టలాక్షప్ప. సుమన్..తో పాటు . బస్సు డ్రైవర్లు.. బస్ హెల్పర్స్... పాఠశాల.. పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు...

## కొత్త రాజకీయ శక్తిగా వస్తున్నాం ఆశీర్వదించండి.. కూర సురేష్ పటేల్

-తెలంగాణ జాగృతి పార్టీ ఆవిష్కరణ పోస్టర్ విడుదల
-ఈ నెల 25 న తెలంగాణ జాగృతి కొత్త రాజకీయ పార్టీ ఆవిష్కరణను విజయవంతం చేయండి..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18

ఈనెల ఏప్రిల్ 25వ తేదీనాడు మేడ్చల్ జిల్లాలోని మునీరాబాద్ లోని అద్వయ కన్వెన్షన్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్తగా ఏర్పాటు చేసే రాజకీయ పార్టీ ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షులు వర్థ సతీష్ నాయకులు జాగృతి నాయకులు కూరసురేష్ పటేల్ పోస్టర్ల ఆవిష్కరణ చేశారు గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీచౌక్ లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ జాగృతి నాయకులు కూర సురేష్ పటేల్ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ ధ్యేయంగా మహిళలు విద్యార్థులు యువకులకు పెద్దపీట వేస్తూ నీళ్లు నిధులు నియామకాలు గత ప్రభుత్వంలో మనకు సంపూర్ణంగా అందలేదు కాబట్టి ప్రశ్నించు ,పోరాడు పరిష్కరించు అనే నినాదంతో పోరాటం చేసే దిశగా కవితక్క కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా పార్టీ పెట్టకముందే పెద్ద ఎత్తున బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ,పార్టీల నుండి పెద్ద ఎత్తున తెలంగాణ జాగృతి



అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో కండువా కప్పుకుని జాగృతిలో చేరడం జరుగుతుంది రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల నుంచి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు యువకులు రైతులు విద్యార్థులు ఈ యొక్క కొత్త పార్టీ ఆవిర్భావ సభకు తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులు వర్ధ సతీష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి సంస్థ స్థాపించినప్పటి నుండి గత 20 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో కవితక్క జాగృతి సంస్థ ద్వారా అనేక ఉద్యమాలు పోరాటాలు సేవా కార్యక్రమాలు చేసి తెలంగాణ మలిదశ ఉద్యమంలో తనదైన ముద్ర వేసుకొని రాష్ట్ర ఆవిర్భావంలో తన పాత్ర చాలా గొప్పది ఇది తెలంగాణ ప్రజానీకానికి తెలుసు కానీ గత పాలకులు తెలంగాణను నిర్లక్ష్యం చేసి నీళ్లు నిధులు నియామకాలు సక్రమంగా అమలు చేయక కవితక్క మరో ఉద్యమాన్ని చేపట్టే దిశగా ఈరోజు సామాజిక తెలంగాణ ఏర్పాటు దిశగా రాష్ట్రంలో ఇంటి పార్టీని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేసిన క్రమంలో తెలంగాణ లోని సబ్బండ వర్గాల ప్రజల




ఆశీర్వాదం ఉండాలని ఏప్రిల్ 25 నాడు కొత్తగా ఏర్పాటు చేసేటటువంటి రాజకీయ పార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ యొక్క కొత్త పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, వర్ధ సతీష్, జాగృతి నాయకులు కూరసురేష్ పటేల్,ఎల్లారెడ్డిపేట మండల ఇన్చార్జి, కదిరే భాస్కర్ గౌడ్, ముస్తాబాద్ ఇంచార్జ్, ఎడ్ల రమేష్, మండల నాయకులు, ఓరుసు అశోక్, ఎర్ర నరసయ్య,, రంగారావు, నాయకపు స్వామి, తదితరులు పాల్గొన్నారు

## హైస్కూల్ సమస్యలను పరిష్కరిస్తాం చైర్మన్ డా,కోడి శ్రీనివాసులు

చండూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్18

చండూరు ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని చండూర్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కమిషనర్ ఎల్. మల్లేశ్, ప్రకటించారు. విద్యార్థులకు మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో నిర్మించాలని, వరద నీరు, నిలవకుండా పారుదల వ్యవస్థ పనులు చేపట్టాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. కోటేశ్వర్ రెడ్డి,విజ్ఞాపన మేరకు వారు ప్రతిస్పందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కమిషనర్ కౌన్సిలర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి, కల్మికొండ పారిజాత, కటకం రమేష్, కొన్రెడ్డి మధు, బుషిపాక వాసు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# అంగన్వాడీలో పోషణ పక్షం కార్యక్రమం





చండూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ వెంకటమ్మ, మాట్లాడుతూ పోషణ పక్షం సందర్భంగా పోషక విలువలు వలన ఆహార పదార్థాలను ఏ విధంగా తీసుకోవాలి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు గల పదార్థాలను గురించి అదేవిధంగా ఒక గర్భిణీ గర్భాదారణ నుంచి రెండు సంవత్సరాల పిల్లల వరకు జరిగే అభివృద్ధి గురించి వారిలో జరిగే ప్రేరణ గురించి అభివృద్ధి మైలురాళ్ల గురించి వివరించడం జరిగినది. అదేవిధంగా కమిషనర్, చైర్మన్, వారి యొక్క ప్రసంగాన్ని అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ – ఏసిడిపిఓ వెంకటమ్మ, సూపర్వైజర్ –యాదమ్మ మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు ,వైస్ చైర్మన్ – భూతరాజు దశరథ, మున్సిపల్కమిషనర్–మల్లేశం కౌన్సిలర్లు– ,కో ఆప్షన్ సభ్యులు, అంగన్వాడి టీచర్లు– సునీత ,కేదారి, జగదీశ్వరి ,సత్తెమ్మ ,కళమ్మ, విజయనిర్మల, సునీత, ఆయా–సంధ్య, , ఆశా వర్కర్లు–జ్యోతి ,సంతోష, తరుణి, వేదవతి,రాధా, దుర్గ, విబికె అదేవిధంగా అంగన్వాడికి వచ్చే పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న జరిగే సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి







-సీఎం సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలి.
-ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక )

ఈనెల 20 వ తేదీ సోమవారం రోజున మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం కేంద్రంగా జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలన్నారు శనివారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్, కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో మండల, పట్టణ కౌన్సిలర్లు, సర్పంచ్ లు కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను సఫలం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పని చేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, పలు మండలాల పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు,పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో చైన్ స్నాచర్ అరెస్ట్







-సీనియర్ మహిళపై దాడి కేసు ఛేదించిన పోలీసులు
-సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్న మియాపూర్ పోలీసులు

రంగారెడ్డిజిల్లా,శేరిలింగంపల్లి,ఏప్రిల్18,(తెలంగాణ పత్రిక)

హైదరాబాద్ నగరంలోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. మియాపూర్ పోలీస్ సిబ్బంది విశేష కృషితో ఈ కేసు వెలుగులోకి రావడంతో స్థానికంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అరెస్ట్ చేసిన నిందితుడు కొత్తకోట గోవిందరావు (28), వృత్తి క్యాబ్ డ్రైవర్, బోరబండ ప్రాంతానికి చెందినవాడని పోలీసులు తెలిపారు. స్వగ్రామం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలంలోని తిద్దిమి గ్రామం. ఈ కేసు వివరాల ప్రకారం, ఏప్రిల్ 12, 2026న ఉదయం సుమారు 6:30 గంటల సమయంలో గణపతిరాజు సత్యవాణి (65) అనే మహిళ మార్నింగ్ వాక్ ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో ఘటన జరిగింది. స్వస్తిక్ హాస్పిటల్ సమీపంలో పూలు కోయడానికి ఆగిన సమయంలో, బైక్‌పై వచ్చిన ఒక వ్యక్తి అకస్మాత్తుగా ఆమెపై దాడి చేసి మెడలో ఉన్న మంగళసూత్రాన్ని లాక్కొని పరారయ్యాడు. ఈ ఘటనలో బాధితురాలికి స్వల్ప గాయాలు కూడా అయ్యాయి. ఫిర్యాదు అందుకున్న వెంటనే మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజ్, బైక్ నెంబర్ ప్లేట్ వంటి సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుడిని గుర్తించి అతని నివాసానికి చేరుకుని అదుపులోకి తీసుకున్నారు. నేర విధానం. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నిందితుడు ఒంటరిగా కనిపించే మహిళలను టార్గెట్ చేసేవాడని పోలీసులు వెల్లడించారు. బైక్‌పై వచ్చి ఆకస్మికంగా దాడి చేసి బంగారు గొలుసులు లాక్కొని పరారయ్యేవాడు. దొంగిలించిన బంగారాన్ని అమ్మి వచ్చిన డబ్బును వ్యక్తిగత ఖర్చులకు వినియోగించేవాడని తెలిపారు. మియాపూర్, అమీన్పూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇలాంటి ఘటనలు జరిగినట్లు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు: రోల్డ్ గోల్డ్ చైన్లు 2 పోలీసుల ప్రతిభకు ప్రశంసలు ఈ కేసును వేగంగా ఛేదించిన మియాపూర్ పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించి పురస్కరించారు. ప్రజలకు సూచనలు, బహిరంగ ప్రదేశాల్లో భారీ బంగారు గొలుసులు ధరించకుండా ఉండాలి ఒంటరిగా ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలి గొలుసులను దుపట్టా, చీర పల్లూ లేదా షర్ట్ లోపల దాచుకోవాలి జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. చైన్ స్నాచింగ్ వంటి నేరాలను అరికట్టడంలో ప్రజల అప్రమత్తతతో పాటు పోలీసుల వేగవంతమైన చర్యలు కీలకమని అధికారులు సూచిస్తున్నారు..

# బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణపై చేసిన వ్యాఖ్యలు సరికావు

-జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్ గౌడ్

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక).

భారతీయ జనతా పార్టీకి చెందిన ఎంపీ తేజస్వి సూర్య ఆంధ్రప్రదేశ్––తెలంగాణ రాష్ట్ర విభజననుఇండియా––పాకిస్తాన్ విభజనతో పోల్చడం తీవ్రంగా ఖండిస్తున్నానని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నల్లగోని సతీష్ గౌడ్ మాట్లాడుతూ. ఇది కేవలం ఒక వ్యాఖ్య కాదు –– ఇది యావత్తు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించే చర్యఅని,తెలంగాణ రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఏర్పడిందో అందరికీ తెలిసిందే,యాభై ఏళ్ల దీర్ఘ పోరాటం, వేలాది మంది విద్యార్థులు, యువత, ప్రజల ప్రాణత్యాగాలతో సాధించిన స్వరాష్ట్రం తెలంగాణ.ఈ చారిత్రాత్మక ఉద్యమాన్ని ఇలాంటి తక్కువస్థాయి పోలికలతో అవమానించడం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించలేమని, మేము స్పష్టంగా డిమాండ్ చేస్తున్నామని, బిజెపి ఎంపీ వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి భవిష్యత్తులో ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయకుండా జాగ్రత్తపడాలి లేకపోతే తెలంగాణ ప్రజలు ఈ అవమానాన్నిసహించరని,రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.తెలంగాణ గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత గా భావించాలని అన్నారు.



## మూగజీవాలకు పండ్లు మంచినీరు అందజేత

-శ్రీసత్యసాయి సేవా సంస్థ బోప్పాపూర్ ఆధ్వర్యంలో



తెలంగాణ పత్రిక ఏప్రిల్18

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని పెద్దమ్మ స్టేజి వద్ద శ్రీ సత్యసాయి సేవా సంస్థలు బొప్పాపూర్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం రోజున గోరంటాల రాజన్నపేట సత్యసాయి సభ్యుల సహకారంతో మూగజీవాలకు కుండీలలో మంచినీరు అరటి పళ్ళు వేశారు ప్రతి సంవత్సరం ఈ ఎండాకాలంలో మూగజీవాలకు మంచినీరు అందిస్తామని అదే తరుణంలో ఈ సంవత్సరము కూడా అందించడం జరిగిందని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కుల రవి తెలిపారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు సన్మానం

-సర్పంచ్ పసుల మల్లేష్



ఆమనగల్లు ఏప్రిల్18 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల జంగారెడ్డి పల్లి గ్రామంలో సర్పంచ్ పసుల మల్లేష్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ సెకండియర్ ఫస్ట్ ర్యాంక్ సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పదుల మల్లేష్ మాట్లాడుతూ ఇంకా ఉన్నతమైన చదువులు చదువుకొని మిమ్ములను కన్నా అమ్మ నాన్న పేరు మన గ్రామ నికి పేరు తేవాలన్నారు . వచ్చే ఇయర్ మంచి ర్యాంకు సాధించిన విద్యార్థులకు మని ప్రైస్ ఇస్తామని సర్పంచ్ ఉప సర్పంచ్ మధు చెప్పడం జరిగింది. గ్రామ పెద్దలు మాట్లాడుతూ తల్లి తల్లిదండ్రులకు గురువులకు మన ఊరికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు తెలిపారు. చదువులలో ఉన్నత శిఖరాలు అధిరోహించి పేరు తేవాలని విద్యార్థులకు తెలిపారు. అందరూ మంచిగా చదివి అన్నిటిలో ముందజాలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అనిత, ఉపసర్పంచ్ మంజుల, వార్డ్ మెంబర్స్ లక్ష్మమ్మ రజిత మనోహర్ మీసాల మధు సిహెచ్ పవన్ నీలం కృష్ణయ్య ఆశ వర్కర్స్ అమ్మాయి అబ్బాయిలు తల్లిదండ్రులు గ్రామ మహిళా మణులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ పట్టణంలో 5వ రోజు ఉచిత పెరుగన్నం పంపిణీ ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 18:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఐదవ రోజు మధ్యాహ్నం 3వేల మందికి ఉచిత పెరుగన్నం పంపిణీ చేయడం జరిగింది. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష – నవీన్ పెరుగన్నం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి విచ్చేసే ప్రజలకు రైతులకు, ఉపసమనం కోసం రోజు దాదాపు 3వేల మందికి పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం జూన్ 2వ తేదీ వరకు కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేశిడి శ్రీలేఖ శేఖర్ రెడ్డి, షేక్ అబ్దుల్లా, నాయకులు చెక్క రాజేంద్ర ప్రసాద్, గుంటూరు శేఖర్, నాయకులు కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## వీణవంక,చల్లూరు పిహెచ్సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం చల్లూరు, వీణవంక పిహెచ్సిలను డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ ఆకస్మిక తనిఖీ చేశారు. అలాగే చల్లూరుగ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పల్లె దవఖాన భవనాన్ని శనివారం జిల్లా ఆరోగ్య అధికారి డీఎంహెచ్వో వెంకటరమణ, హుజురాబాద్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రావణ్ కుమార్ చల్లూరు పీహెచ్ నీ ఆకస్మిక తనిఖీ చేశారు.అలాగే చల్లూరు లో క్రొత్తగా నిర్మాణంలో ఉన్న సబ్ సెంటర్ భవనాన్ని పర్యవేక్షించారు. వేసవిలో రోగులకు సేవలు అందించడంలో డాక్టర్లు సమయత్వం కావాలని సూచించారు.పీహెచ్ మెడికల్ ఆఫీసర్ డా, వి సంతోష్ కుమార్ , సిహెచ్ఓ సదానందం , హెచ్ ఈ ప్రతాప్, హెల్త్ అసిస్టెంట్ వివేక్ వీరితో పాటు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మీషన్లు ప్రారంభం

-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక).

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో 2026-27 విద్యాసంవత్సరం గాను డిగ్రీ అడ్మీషన్లు ప్రారంభమయ్యాయని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ తెలిపారు. వచ్చే విద్యా సంవత్సర అడ్మీషన్ల కోసం వీణవంకలో ప్రచారం చేపట్టారు. కళాశాలలోని అధ్యాపకులు ఇంటింటా ప్రచారం చేశారు. కరపత్రాలు, వాల్ పోస్టర్ లతో ఇంటింటా తిరుగుతూ కళాశాలలోని వసతులు, బోధనా పద్ధతులు, కోర్సుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. డిగ్రీ అడ్మీషన్ల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. విద్యార్థులు దోస్త్ అప్ ద్వారా అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొదటి విడత రిజిస్ట్రేషన్ మే 7వరకుఉందన్నారు. విద్యార్థుల మొబైల్ కు ఆధార్ కార్డు లింక్ ఉండాలని, విద్యార్థులు తమ ఎసెస్సీ మెమో, అలాగే కుల, ఆధాయ ధృవీకరణ పత్రాలు, ఒక ఫోటో, ఆధార్ కార్డుతో పాటు ఇంటర్ పాసైనా హాల్ టిక్కెట్ నంబర్ లేదా షార్ట్ మెమో తీసుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వస్తే, కళాశాలలో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్ పాసైనా విద్యార్థులు జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని కోరారు. అర్హత, నైపుణ్యం గల అధ్యాపకుల బోధనలు, కళాశాల వసతులను సద్వినియోగం చేసుకోనాలన్నారు. కార్యక్రమంలో స్టాఫ్ సెక్రెటరీ డా. గణేష్,అధ్యాపకులు ఉమాకిరణ్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమగు మందులను అందుబాటులో ఉంచుకోవాలి

-జిల్లా వైద్యాధికారి శ్రీరామ్



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18

చిన్నశంకరంపేట: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలలో వడదెబ్బ నివారణ, టీబీ నిర్వహణ కొరకు అవగాహన సదస్సులు కల్పించాలని జిల్లావైద్యాధికారి సాయి సింధుకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో సరిపడ్డ మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో రికార్డులు రిజిస్టర్లు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చేనెల 15వ తేదీ వరకు ఈ అవగాహన సదస్సులు ప్రతి గ్రామంలో నిర్వహించాలని వైద్య అధికారి సాయిసింధుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ యాదగిరిరావు, ఎం ఎల్ హెచ్ పి సూపర్వైజర్ బుజ్జి, నర్సింగ్ ఆఫీసర్ అనిత, ల్యాబ్ టెక్నీషియన్ నర్సింలు, రజిత, కొమురయ్య పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామం కామారం

-వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18

రోడ్డు భద్రతపై అవగాహనలో భాగంగా శనివారం చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, స్థానిక ఎస్సై నారాయణ గౌడ్, వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకరమని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఇక్కడ రోడ్లు ఇరుక్క ఉండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, హెల్మెట్, కారు సీట్ బెల్ట్ పెట్టుకుని, తమ ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం సుజాత ఉపసర్పంచ్ గడిల సుధాకర్ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోళ్ల కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక )

ఓదెల మండలం, పోత్కపల్లి గ్రామ వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోళ్ల కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వీప్ ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. గతంలో మొక్కజొన్న రైతులకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అన్నారు. మొక్కజొన్న క్వింటాకు రూ. 2,400/- మద్దతు ధర నిర్ణయించిందన్నారు రైతుల సౌకర్యార్థం మార్క్‌ఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీల, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం మొక్కజొన్నలను కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఈ నెల 20 వ తేదీ సోమవారం రోజున మంథని నియోజకవర్గంలోని కాటారం మండల కేంద్రంలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న నేపథ్యంలో, బహిరంగ సభను విజయవంతం చేసేలా శనివారం రోజున ఓదెల మండలంలోని పలు గ్రామాల సర్పంచ్ లు, ముఖ్య నాయకులతో కలిసి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో ప్రజలను తీసుకురావాలని దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అల్ల సుమన్ రెడ్డి, రెడ్డి రజినీకాంత్, అంబాలా కొమురయ్య, పిట్టలా రవి, విజేందర్ రెడ్డి, ఆకుల మహేందర్, భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన పనులను సమయానికి పూర్తి చేయాలి







-సెల్ఫ్ ఎన్యూమరేషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి

-జూలపల్లి, ధర్మారం మండలాలలో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి , ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక )

జనగణన 2027 కార్యక్రమాన్ని సమయపాలనతో, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసూచించారు. శనివారం జూలపల్లి, ధర్మారం మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయాలలో జనగణన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జనగణన కార్యక్రమంలో భాగంగా హెచ్.ఎల్.బీ (హౌస్ లిస్టింగ్ బ్లాక్) నిర్ధారణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి 300 ఇండ్లు లేదా 800 జనాభాకు ఒక హెచ్.ఎల్.బీగా విభజించి ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ధర్మారం మండలంలో మొత్తం 87 హెచ్.ఎల్.బీలు ఉన్నాయని, ఏ బృందంపై అదనపు భారం లేకుండా సమానంగా పనులను విభజించినట్లు తెలిపారు. ప్రతి హెచ్.ఎల్.బీని మ్యాప్ సక్రమంగా గుర్తించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి జనగణనలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానాన్ని కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజలకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ గురించి అవగాహన కల్పించాలని, కనీసం 20 శాతం మంది ఈ విధానం ద్వారా వివరాలు అందిస్తే ఫీల్డ్ సిబ్బందిపై భారం కొంత తగ్గుతుందని సూచించారు. హౌస్ లిస్టింగ్ కార్యక్రమం మే 10 నుండి ప్రారంభమవుతుందని, ప్రతి ఇంటి నుంచి అవసరమైన సమాచారాన్ని ఖచ్చితంగా సేకరించాలని తెలిపారు. ఫీల్డ్ సర్వే సమయంలో ఎలాంటి లోపాలు లేకుండా ఎన్యుమరేటర్లు సమగ్రంగా పనిచేయాలని ఆదేశించారు. ఎన్యూమరేషన్ ప్రక్రియ ఎండాకాలంలో జరుగుతున్నందున, పని సమయాలను ఉదయం తొందరగా, సాయంత్రం వేళల్లో ప్రణాళిక చేయాలని సూచించారు. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్య భద్రతపై దృష్టి పెట్టాలన్నారు. సేకరించిన వివరాలను మొబైల్ యాప్‌లో నిరంతరం అప్డేట్ చేయాలని, డేటా ఎంట్రీలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జనగణన కార్యక్రమం అత్యంత ముఖ్యమైనదని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయరాదని కలెక్టర్ హెచ్చరించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశాల్లో ఎంపీడీవోలు, తహసిల్దారులు, పంచాయతీ కార్యదర్శులు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి గ్రామాలకే వస్తా





-ధర్మారం మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చర్యలు

-ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు సీఎం హామీ

-నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు

-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పెద్దపల్లి ,ప్రతినిధి ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక )

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి గ్రామాలకే స్వయంగా వస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శనివారం ధర్మారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో సుమారు రూ.2 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి అట్లూరు లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి శంకుస్థాపన చేసి, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ధర్మారం మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు. విద్యార్థులకు సాంకేతిక విద్య అందించేందుకు ఎర్రగుంటపల్లిలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ధర్మారం మండల కేంద్రంలోని ఎస్టీ మినీ గురుకుల పాఠశాలను పదవ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేసి, 75 శాతం ట్రైబల్ విద్యార్థులకు, 25 శాతం ఇతర వర్గాలకు సీట్లు కేటాయిస్తామని తెలిపారు. మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నామని, ఇది యువతకు క్రీడల్లో ప్రోత్సాహం కలిగిస్తుందని మంత్రి పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా వారంలో మూడు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటిస్తూ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. మొక్కజొన్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైతే ధర్మారం మండల కేంద్రంలో కూడా మక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మండలంలోని 61 మంది రైతులకు రూ.18.24 లక్షల సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించడం అభినందనీయమని తెలిపారు. ధర్మారం మార్కెట్ కమిటీ పరిధిలో సుమారు రూ.2 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా కార్మికుల కొరత ఉండడంతో లోడింగ్ వేగం కొంత తగ్గే అవకాశం ఉందని, రైతులు సహకరించాలని కోరారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, 48 గంటల్లో చెల్లింపులు జరిపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. అనంతరం మండలంలోని 61 మంది రైతులకు రూ.18.24 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. అలాగే 23 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు, ఒకరికి షాదీ ముబారక్ చెక్కు, పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ లా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణు,డి.సి.ఓ.శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల శాఖ శ్రీనాథ్, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు

# రోడ్ సేఫ్టీ పోటీల విజేతలకు జిల్లా కలెక్టర్ ప్రశంసలు





**-సర్టిఫికెట్లు అందించి అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, తెలంగాణ పత్రిక

జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా భాగంగా వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆద్వర్యంలో ఈ ఏడాది జనవరి 1 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు చేయించారు. అలాగే జిల్లాలోని పలు విద్యాసంస్థల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై వ్యాస రచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా, పలువురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై కుటుంబ సభ్యులకు, సమీప ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, వివిధ పాఠశాలల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సినీ నటుడు ప్రకాష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**-బీజేపీ యువ మోర్చా నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్**

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక )

ఇటీవల కేరళలో జరిగిన ఒక మీడియా సమావేశంలో సినీ నటుడు ప్రకాష్ రాజ్ శ్రీరాముల వారిపై సీతమ్మ పై శ్రీ లక్ష్మణుల వారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రామాయణాన్ని అవమానిస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా శ్రీరాముడు లక్ష్మణుడు సీతమ్మలను వలస కూలీలుగా పేర్కొంటూ వారు పండ్లను దొంగతనం చేయడం వలన రామ-రావణ యుద్ధం జరిగినట్లు మాట్లాడినందుకు, ప్రతిసారి హిందూ దేవుళ్ళ పై అవహేళనగా మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతిస్తున్న కారణంగా శనివారం పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో బీజేపీ యువ మోర్చా నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సినీ నటుడు ప్రకాష్ రాజ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవలన్నారు



ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఉప్పు కిరణ్ మండల ప్రధాన కార్యదర్శి ఉమేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్ ముంజ రాజేందర్ షిండే శివ సాయి కుక్క అంజి గాదాసి సతీష్ లతోపాటు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు

**-బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన, రాస్తారోకో**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18,(తెలంగాణ పత్రిక)

చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశంతో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టడంతో కాంగ్రెస్ పార్టీ 33 శాతం మహిళ బిల్లును వ్యతిరేకించడం పై బిజెపి మహిళల నాయకురాలు జోగుల శ్రీదేవి మండిపడ్డారు. శనివారం మంచిర్యాల పట్టణంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు జోగుల శ్రీదేవి మాట్లాడుతూ 1996 లో మహిళల రిజర్వేషన్ బిల్లు అప్పటి ప్రధాన మంత్రి హెచ్.డి. దేవెగౌడ ప్రభుత్వంలో ప్రవేశపెట్టబడిందని, ఆ ప్రభుత్వం కాంగ్రెస్ మద్దతుపై ఆధారపడి ఉండేదని, కాంగ్రెస్ అది చట్టంగా మారకుండా అడ్డుకుందని అన్నారు. 1998, 1999, 2002, 2003 అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నాలుగు సార్లు ఈ బిల్లును తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఈ బిల్లులో2/3 మెజారిటీ కోసం కాంగ్రెస్ మద్దతు కీలకం కావడంతో ప్రతి సారి కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లును అడ్డుకుంటుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి మహిళల పట్ల చిత్త శుద్ధి లేదని, యావత్ దేశ మహిళల గౌరవాన్ని కించపరిచేలా మహిళా బిల్లును అడ్డుకుందని విమర్శించారు. 2010 లో బీజేపీ యూపీఏ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి రాజ్యసభలో బిల్లును ఆమోదింపజేసిందని,కానీ లోక్‌సభలోకి వచ్చేసరికి



కాంగ్రెస్ వెనుకడుగు వేసిబిల్లును ముందుకు తీసుకురాకుండా అడ్డుకోవడం దూర్మార్గం అని అన్నారు. 2026 ప్రతిపాదన పరిస్థితిని పూర్తిగా మార్చిందని,2029 ఎన్నికల నుంచే అమలు చేయాలని స్పష్టం చేసిందన్నారు. అక్కడే అసలు నిజం బయటపడిందని, మహిళల రిజర్వేషన్ నిజంగా అమలులోకి రావాల్సిన సమయం రాగానే, కాంగ్రెస్ మరియు దాని మిత్రపక్షాలు మరోసారి ఈ 33 శాతం బిల్లును మరొక్కసారి అడ్డుకొని కాంగ్రెస్ మరి దాని మిత్రపక్షాలు తమ యొక్క వక్రబుద్ధిని చూపించారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి దేశ వ్యాప్తంగా ప్రజలు, మహిళలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ముఖేష్ గౌడ్, జిల్లా నాయకులు బేర సత్యనారాయణ, పచ్చ స్వప్న,మెతె సుజాత,మంద స్వాతి,సురచి స్వాతి శ్రీ రాంపూర్ మహిళ మోర్చా జిట్టవేని రేణుక, శ్రీరాంపూర్ జంక్షన్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు బొంగోని శిరిష, గర్మిళ్ల జోన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు బైరం లక్ష్మి, పద్మ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజు, సత్రం రమేష్,కుర్ర చక్రవర్తి, ప్రధాన కార్యదర్శులు పొన్నవేని సదయ్య,చిరంజీవి, బద్రి శ్రీకాంత్, రమణ వేణి శ్రీనివాస్, నేరేడుగొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం, మజ్జిగ పంపిణి... తాజ్ బాబా

**-అభినందించిన మున్సిపల్ చైర్మన్ సుధా బాలకృష్ణ**

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 18:(తెలంగాణ పత్రిక):-

వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా బాటసారులను దాహార్తి తీర్చాలన్న అభిలాష మేరకు ఎఫ్సిఐ దగ్గర ఉన్న తాజ్ బాబా సైకిల్ స్టోర్ యజమాని తాజ్ బాబా చలివేంద్రం మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని మిర్యాలగూడ పట్టణ మున్సిపల్ చైర్మన్ సుధా బాలకృష్ణ అన్నారు. ఉన్నంతలో సంపాదించిన దాంట్లో కొంత పేదవారికి సహాయం చేయాలన్న దృక్పథంతో గత కొన్ని ఏళ్లుగా సైకిల్ స్టోర్ నడుపుతూనే పేదవాళ్ళను ఆదుకోవాలన్న ఉద్దేశ్యం తో ఏర్పాటు అయిన జనయేత్రి ఫౌండేషన్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గా సేవలశీదిస్తూ, మరో పక్క రంజాన్ కిట్లు అందజేయడం, ఆపదలో వున్న వారికి ఆపన్న హస్తం అందించడం, రక్త దానం చేయడం వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న తాజ్ బాబాను స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన వారు కూడా సమాజసేవలో భాగస్వామ్యులు కావాలని కోరారు. జనయేత్రి వ్యవస్థపాక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ జనయేత్రి నల్లగొండ జిల్లా కమిటీని సమర్ధవంతంగా



నడిపిస్తూనే వ్యక్తిగతంగా కూడా ఫౌండేషన్ పేరు మీద కార్యక్రమాలు చేపడుతున్న తాజ్ బాబా సేవలు స్ఫూర్తి ధాయకం అని, తమ సంస్థ కు గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు తాజ్ బాబా సేవలను కొనియాడారు. మున్సిపల్ కౌన్సిలర్లు జావిద్ భాయ్, రమావత్ రమేష్. ఆలగడప గిరి, ఆడావత్ చక్రి, అవుట శ్రీనివాస్, బంటు శీను, మరియు కైరేలి స్కూల్ కరస్పాండెంట్ అహ్మద్ సార్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, జనయేత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరాజు యాదగిరి, పోగుల సందీప్, జనయేత్రి మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ జరీనా బేగం, అర్షద్, షాహీర్, రఫి, రోహిత్, పురం వెంకన్న, వారణాసి సైదులు, తాళ్ల రమేష్, గిరి, సందీప్, వషీమ్, గౌస్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడే బోయినపల్లి మండలంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యటన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో ఆదివారం రోజున చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించబడే అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొననున్నారు. పర్యటనలో భాగంగా ఉదయం 10:30 గంటలకు కొదురుపాక గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి పాల్గొంటారు. అనంతరం ఉదయం 11:30 గంటలకు కోరెం గ్రామానికి చేరుకుని కొండ పోచమ్మ ఆలయాన్ని దర్శించుకుంటారు. తరువాత సీసీ రోడ్డు మరియు నూతన విద్యుత్ లైన్ ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాలకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరడమైనది.

# కంపు కొడుతున్న పబ్లిక్ టాయిలెట్స్

**-కాలు పెట్టలేని దుస్థితి కన్నెత్తి చూడని పంచాయతీ అధికారులు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని పబ్లిక్ టాయిలెట్స్ గత పది రోజులుగా నీటితో నిండిపోయాయి అందులో కాలు పెట్టాము అంటే రోగాలను కొనితెచ్చుకోవడం లేదా కాలు జారి కింద పడిపోవడమే గాంధీ చౌక్ వద్ద గల ప్రధాన కూడలి లో ఉన్న ఈ పబ్లిక్ టాయిలెట్స్ నిత్యం కూరగాయలకు వచ్చేవారు బస్సు ప్రయాణికులు వ్యాపారస్తులకు ఇతర గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి ఎంతో ఉపయోగపడుతుంది కానీ గత పది రోజులుగా పబ్లిక్ టాయిలెట్స్ లో నల్లాలు విరిగిపోయి పబ్లిక్ టాయిలెట్స్ రూమ్ మొత్తం నీటితో నిండిపోయింది అట్టి నీటిని తీసివేయడంలో గ్రామపంచాయతీ అధికారులు పాలకవర్గం నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా పంచాయతీ అధికారులతో పాలకవర్గం ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# ముగిసిన మొదటి దశ వార్డ్ మెంబర్ల శిక్షణ




మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 18

చిన్నశంకరంపేట మండలంలోని గత నాలుగు రోజుల నుండి 15 గ్రామ పంచాయతీల కు చెందిన వార్డ్ మెంబర్లకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ శిక్షణకు ట్రైనింగ్ అధికారులు మాసాయిపేట కుమార్, శ్రీకాంత్, అశోక్, వార్డ్ మెంబర్లకు శిక్షణ ఇచ్చారు శనివారం శిక్షణ కార్యక్రమం ముగిసిన అనంతరం ఎంపీడీవో దామోదర్ మాట్లాడుతూ, మొదటి దశ వార్డ్ మెంబర్లకు శిక్షణ ముగిసిందని రెండవ దశ వార్డు మెంబర్లకు ఈనెల 20 నుండి ప్రారంభమవుతుందని తెలిపారు గ్రామపంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎన్ని రిజిస్టర్లు ఉంటాయి, రికార్డులు, గ్రామసభలు, గ్రామాభివృద్ధికి తీర్మానాలు వంటివి రికార్డులు ఉంటాయని వీటిని వార్డ్ మెంబర్లు తెలుసుకొని గ్రామపంచాయతీని ముందుకు నడపాలని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని సూచించారు.

# కొదురుపాక బస్టాండ్ వద్ద చల్లటి నీటి పంపిణీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలోని బస్టాండ్ వద్ద ప్రజలకు ఉపశమనంగా చల్లటి తాగునీటిని పంపిణీ చేశారు. ఈ సేవ కార్యక్రమంలో ప్రయాణికులు, గ్రామస్తులు నీటిని స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల లక్ష్మారెడ్డి, జనగాం లక్ష్మణ్, పెంతల బాల్ రెడ్డి, కొనకటి తిరుపతి, గూడ రాజు, అనుముల సాయి, గూడ కిషన్, ఆవుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గౌరవంపై అవమానం: తేజస్వీ సూర్య క్షమాపణ చెప్పాలి

-టీఆర్ఎస్వీ నేత కంచర్ల రవి గౌడ్ డిమాండ్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, తెలంగాణ పత్రిక

తెలంగాణ గౌరవాన్ని అవమానించేలా పార్లమెంటులో వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే క్షమాపణ చెప్పాలని టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు.శనివారం సిరిసిల్ల పాత బస్టాండ్ వద్ద టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంచర్ల రవి గౌడ్ నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ గురించి మాట్లాడే అర్హత తేజస్వి సూర్యకు ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కోట్లాది ప్రజల త్యాగాల ఫలితమని, ఆ ఉద్యమానికి ప్రాణం పెట్టి రాష్ట్రాన్ని సాధించిన మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును అవమానించే హక్కు ఎవరికి లేదని స్పష్టం చేశారు.పార్లమెంటులో ఇలాంటి వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు స్పందించకపోవడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. అదే టీఆర్ఎస్ ఎంపీలు ఉంటే తేజస్వి సూర్యలాంటి వారికి అక్కడికక్కడే గట్టి సమాధానం ఇచ్చేవారని అన్నారు.తెలంగాణపై ప్రేమ ఉందని చెప్పుకునే కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.తేజస్వి సూర్య వెంటనే యావత్ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని టీఆర్ఎస్వీ హెచ్చరించింది. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్.కె అప్రోచ్, ఆరెల్లి వినయ్ కుమార్, సిరిమల్లె హరీష్, భాను రాజు, అమీర్, సయ్యద్ శేఖర్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక



దేవరుప్పుల, ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక):

మండలంలోని నీర్మాల గ్రామ బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యుడు కల్వల నగేష్, గ్రామ నాయకులు కాడబోయిన సోమయ్య దశనివారం పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్, విద్యాసాగర్ నాయకులు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఘనంగా టీఎంఎస్ఆర్యూ శాటిలైట్ శాఖ ప్రారంభం

-నూతన కార్యవర్గం ఎన్నిక



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, తెలంగాణ పత్రిక

తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (టీఎంఎస్ఆర్యూ) తన కార్యకలాపాలను విస్తరించుకుంటూ నేడు సిరిసిల్లలో నూతనంగా శాటిలైట్ శాఖను ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరై శాఖ కార్యకలాపాలను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెడికల్ రిప్రజెంటేటివ్స్ (సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్) ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, వారి హక్కుల సాధన కోసం ఈ శాటిలైట్ శాఖ కీలకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. అనంతరం సిరిసిల్ల శాటిలైట్ శాఖకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గం: అధ్యక్షుడు: జి. మహేష్, కార్యదర్శి: ఇ. ప్రశాంత్, కోశాధికారి: కె. ప్రశాంత్, ఉపాధ్యక్షుడు: కె. రమేష్, జాయింట్ సెక్రటరీ: కె. సాయికృష్ణ, కమిటీ సభ్యులు: రాజు, రమేష్, రాకేష్, శ్రీరామ్, కిశోర్ ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, కార్యదర్శి మాట్లాడుతూ సిరిసిల్ల ప్రాంతంలోని మెడికల్ రిప్రజెంటేటివ్స్ అందరినీ సమన్వయం చేసుకుంటూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలో కలెక్టర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, తెలంగాణ పత్రిక

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. కూలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా కేంద్రాలకు తరలించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల ఆన్లైన్ ప్రక్రియ, మిల్లుల కేటాయింపు పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశంలో డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# మే 18 తుడుందెబ్బ బహిరంగ సభను విజయవంతం చేయండి

-ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ

కొత్తగూడమండలంఏప్రిల్18.(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో, మే 18న ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ బహిరంగ సభను విజయవంతం చేయాలని, శనివారం రోజున కొత్తగూడ మండలం కేంద్రంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కుంజ నరసింగరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు తుడుందెబ్బ జాతీయ అధ్యక్షుడు ఈసం సుధాకర్, దాట్ల నాగేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోనే ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, లంబాడీల వలస వలన విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలోని సంస్కృతి దోపిడీ జరుగుతుందని, లంబాడీ, లంబాడ, బంజారా, సుగాలి, గోరు బంజారా, గోరుమాటీల ను తక్షణమే ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ 29 శాఖలలోని జీవోలను, ఏజెన్సీ ఉద్యోగాల చట్టం చేయాలని డిమాండ్ చేశారు. 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలోని వడ్డీ వ్యాపారుల వలన, ఆదివాసి నిరుపేద రైతులకు చక్రవడ్డీ వలన భూములు కోల్పోయి, వడ్డీ వ్యాపారుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారారని, తక్షణమే వడ్డీ వ్యాపారులు రైతుల వద్ద లాక్కున్న భూములను తిరిగి ఇవ్వాలని, వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలు వసూళ్లను తీవ్రంగా ఖండిస్తూ.. ఇకనుండి రైతులు ఎవరు వడ్డీలు కట్టనవసరం లేదని, వడ్డీలు మొత్తం మాఫీ చేసినట్లు ప్రకటించారు. వడ్డీ వ్యాపారులు తక్షణమే షెడ్యూల్ ఏజెన్సీ ఏరియా నుండి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల 1960 వడ్డీ వ్యాపార నిషేధ చట్టం సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలోని 317 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాన్ షెడ్యూలు గ్రామాల్లో, షెడ్యూలు గ్రామాలను గుర్తించాలని, 1/70 1960 షెడ్యూల్ ఏరియాలో వడ్డీ వ్యాపారాన్ని చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం 30 సంవత్సరాలుగా ఆదివాసీలు సాగు చేస్తున్న భూములకు శాశ్వత పట్టాలు ఇవ్వాలి. ఐటిడిఏ లలో 29 శాఖల డిపార్ట్మెంట్లను పకడ్బందీగా అమలు చేయాలి. జీసిసి సంస్థను ప్రతిష్ట పరచాలి జీసిసి ఉద్యోగులకు భద్రత కల్పించాలి జిసిసిలో నూతన వ్యాపార దృక్పథాలకు అనుగుణంగా మార్పులు చేపట్టాలి. ఐటీడీల ద్వారా కొనసాగుతున్న విద్యా వ్యవస్థను ప్రతిష్టంగా అమలుపరచాలి. ఐటిడిఏ లలో నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ఐటీడీఏ వ్యవస్థలోని ప్రాంతాల్లోని స్కిల్ డెవలప్మెంట్ కాలేజస్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయాలి. నర్సింగ్ ఫార్మసి బీఈడీ డిఇడిలా ఇంజనీరింగ్, మెడికల్ బిజినెస్ మేనేజ్మెంట్ కాలేజీలను అగ్రికల్చర్ వెటర్నరీ కాలేజీలో ఏర్పాటు చేయాలి. షెడ్యూల్ ఏరియాలోని అక్రమంగా నిర్మిస్తున్న భారీ నీటి విద్యుత్తు రహదారులు మైనింగ్ శాఖలను, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తీవ్రంగా ఖండిస్తుందని, నూతన విద్య అవకాశాలు కల్పించాలని, పైన తెలిపిన డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పాలకులు పకడ్బందీగా అమలు చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ.. మే నెల 18 తారకున భారీ బహిరంగ సభకు, ఆదివాసి ప్రజలు ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు మహిళలు మేధావులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ పిలుపును ఇచ్చింది. అనంతరం బహిరంగ సభ నిర్వహించు ప్రాంగణం గ్రౌండ్ ను, తుడుం దెబ్బ జాతీయ, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు పరిశీలన చేస్తారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన లక్ష్మీనారాయణ, రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తిరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిద్దబోయిన సంజీవ్, కల్తీ రాంప్రసాద్, భద్రం, పులుసు కోరం కృష్ణ, ఈసం శ్రీను, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధారాబోయిన రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మునేష్, శేఖర్, రామారావు, గంగారం మండల అధ్యక్షుడు గొంది వినయ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పవన్ కుమార్, పెనుక విజయ్, తుడుం దెబ్బ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# భూగర్భ తవ్వకాలు జరిపే ముందు జదీఖణ యాప్ లో రిజిస్టర్ చేసుకోవాలి

-భూగర్భ ఆస్తులకు నష్టం కలవకుండా పటిష్ట చర్యలు
-రోడ్డు తవ్వకాల విషయంలో ముందస్తు సమాచారం సంబంధిత అధికారులకు అందించాలి
-జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 18 ఏప్రిల్

శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో విద్యుత్, నీటిపారుదల, టెలికాం), టి ఫైబర్ ,గ్రామపంచాయతీ, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ అటవీ ,ఇంట్రా గ్రిడ్ అధికారులతో నుండి భూగర్భ ఆస్తులకు నష్టం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖలకు అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ CBuD App ఈ యాప్ను భారత ప్రభుత్వం (DoT) రూపొందించింది. దీని ప్రధాన లక్ష్యం డిగ్గింగ్ (తవ్వకం) సమయంలో భూగర్భ లైన్లు దెబ్బతినకుండా కాపాడటం. తవ్వకం ముందు సమాచారం ఇవ్వడం ఎక్కడ తవ్వకం చేయబోతున్నారో ముందుగా app లో నమోదు చేయవచ్చు. అని తెలిపారు. భూగర్భ సదుపాయాల వివరాలు తెలుసుకోవడం ద్వారా ఆ ప్రాంతంలో ఉన్న ఫైబర్ కేబుల్స్ ,గ్యాస్ పైపులు, నీటి లైన్లు ,వంటి వివరాలు తెలుసుకోవచ్చు అని అన్నారు. భూగర్భ ఆస్తులకు (పైప్లైన్లు, కేబుల్స్, పునాదులు) నష్టం కలగకుండా తవ్వకాలు జరపడం చాలా ముఖ్యమని దీనికోసం తవ్వకాలకు ముందే భూగర్భ యుటిలిటీ మ్యాపింగ్ (GPR వంటి సాంకేతికతతో) ఉపయోగించి, అధికారులు, సంబంధిత సంస్థల అనుమతులు తీసుకోవాలన్నారు. మానవీయ పద్ధతిలో జాగ్రత్తగా తవ్వడం, నిపుణుల పర్యవేక్షణ, మరియు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం తప్పనిసరిగా వివరించారు. భూగర్భ ఆస్తుల రక్షణకు తీసుకోవాల్సిన ముఖ్యమైన చర్యలపై తవ్వకం చేపట్టే ప్రదేశంలో ఉన్న భూగర్భ కేబుల్స్, పైపులైన్ల సమాచారాన్ని (GPR ఉపయోగించి ముందుగానే గుర్తించాలన్నారు. అనుమతులపై సంబంధిత ప్రభుత్వ శాఖలు (విద్యుత్,నీటిపారుదల,టెలికాం) నుండి అనుమతులు మరియు మ్యాప్లను సేకరించుకోవాలని. సూచించారు. యంత్రాలను (JCB) వాడే ముందు, భూగర్భ వస్తువులున్నట్లు అనుమానం ఉన్న చోట చేతితో (మనుషులతో) జాగ్రత్తగా తవ్వాలని సూచించారు. నిపుణులైన ఇంజనీర్ల పర్యవేక్షణలో మాత్రమే ఇటువంటి పనులు జరగాలని చెప్పారు. అప్రమత్తతలో భాగంగా తవ్వకం ప్రదేశంలో హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. తవ్వకాలు జరిపేటప్పుడు చట్టపరమైన నిబంధనలను పాటించడం, ప్రజల భద్రతను (ప్రభుత్వ ఆస్తులతో సహా) కాపాడడం మన కర్తవ్యం అని వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి పి వో యాదయ్య, జిల్లా అటవీ అధికారి జోజీ ,.ఈ.డి.యం సందీప్ టి ఫైబర్ మేనేజర్ ఈశ్వర్, టి ఫైబర్ డి ఈ అవినాష్, టి ఫైబర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రామ్, మిషన్ భగీరథ అధికారి సంపత్, గ్రిడ్ అధికారి నాగభూషణం, ఈ పి ఆర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.




# ఓపెన్ హార్ట్ సర్జరీ బాధితునికి అండగా నిలిచిన పెగళ్లపాటి లక్ష్మీనారాయణ

పరకాల గీసుకొండ ఏప్రిల్ 18 తెలంగాణ పత్రిక

గీసుకొండ మండల కేంద్రానికి చెందిన షేక్ అంకూస్ పాషా షరీఫ్ అనే నిరుపేద వ్యక్తి, వృత్తి రీత్యా ఆటోడ్రైవర్ రెండు నెలల క్రితం హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పటల్ లో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. అతని దయనీయ పరిస్థితిని గమనించిన అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్,గీసుకొండ గ్రామ శ్రీమంతుడు గా ప్రసిద్ధి గాంచిన పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ మానవత్వంతో స్పందించి రూ5000/– ల ఆర్థిక సహాయాన్ని పంపగా అట్టి నగదును గీసుకొండ సోషల్ సర్వీస్ టీం ప్రతినిధులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ, మహ్మద్ సోనీ, కత్తి వెంకటేశ్వర్లు బోడకుంట్ల ప్రభాకర్ బాధితునికి అందజేయడం జరిగింది. ఆపదలో ఉన్న తమకు అండగా నిలిచిన పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ కి అంకూస్ పాషా ధన్యవాదాలు తెలిపారు.



# 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 18 ఏప్రిల్

7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. జిల్లాలోని ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ గురుకులాల, వసతి గృహాల అధికారులతో కలిసి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణ రావు తో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న తర్వత జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఓ సురేష్ , గృహ నిర్మాణ శాఖాధికారి మాణిక్యం, డిడబ్ల్యుఓ హేమ భార్గవి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాధ్యతగా వ్యవహరించాలి





**-డిఎస్పీ ఆదినారాయణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అలైవ్ అలైవ్ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18

కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు శనివారం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వాహనదారులకు వినూత్నంగా అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగూడెం తిరిగి టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ పాల్గొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ ప్రోగ్రాంలో వాహనదారులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని త్రీ టౌన్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రకృతి వైపరీత్యాలలో మరణించే వారి కంటే రోడ్డు ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు.రోడ్డు భద్రత నియమాలను పాటించడంలో ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలని కోరారు. హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం వలన ప్రాణాలను కోల్పోకుండా ప్రమాదాల నుండి బయటపడవచ్చని సూచించారు. ప్రజల భద్రత, శ్రేయస్సు కోసమే పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి బాధ్యతగల పౌరులుగా మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య విజయమే!

**-మహిళల హక్కుల పేరుతో రాజకీయ ఎత్తుగడలు విఫలం**

**-అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఎఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల. రాగసుధ.**

నర్సంపేట ఏప్రిల్ 18 తెలంగాణ పత్రిక



131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడాన్ని స్వాగతిస్తూ, దీనిని ప్రజాస్వామ్య శక్తుల విజయంగా అభివర్ణించొచని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఎఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల. రాగసుధ అన్నారు. ఈ రోజు నర్సంపేట పట్టణంలోని మార్క్స్ కాలనీ లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఎఐ ఎఫ్ డి డబ్ల్యు ముఖ్య కార్యకర్తల సమావేశం ఎఐ ఎఫ్ డి డబ్ల్యు జిల్లా కమిటి సభ్యురాలు జన్ను. విజయ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల. రాగసుధ మాట్లాడుతూ, మహిళలకు 33% రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లు, వాస్తవానికి మహిళల సాధికారత కోసం కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం రూపొందించబడిందని, ముఖ్యంగా ఈ బిల్లును డీలిమిటేషన్ ప్రక్రియతో అనుసంధానం చేయడం ద్వారా మహిళల హక్కులను అమలు చేయడంలో అనవసరమైన ఆలస్యం సృష్టించబడిందని అన్నారు. ఈ బిల్లు వీగిపోవడం ద్వారా కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరి, మహిళల పేరుతో చేస్తున్న రాజకీయ ఎత్తుగడలు బహిర్గతమయ్యాయని, మహిళల హక్కులను నిజంగా అమలు చేయాలనే సంకల్పం ప్రభుత్వానికి లేకపోవడం స్పష్టమైందని అన్నారు. దేశంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు హింస, అసమానతలు, ఆర్థిక కష్టాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, ఇలాంటి సమయంలో మహిళలకు తక్షణ రాజకీయ ప్రతినిధిత్వం అవసరం. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం వాగ్దానాలు చేస్తూ వాటిని అమలు చేయడంలో విఫలమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దేశంలోని మహిళలను అవమాన పరిచే విధానాలను మానుకొని తక్షణమే మహిళా రిజర్వేషన్‌ను ఎటువంటి షరతులు లేకుండా తక్షణమే అమలు చేయాలని, డీలిమిటేషన్ వంటి ప్రక్రియలతో మహిళా హక్కులను అనుసంధానం చేయకూడదని, మహిళల సాధికారతకు స్పష్టమైన కాలపరిమితి గల కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని అన్నారు. మహిళల పేరుతో రాజకీయ లాభాలు పొందే ప్రయత్నాలను దేశ మహిళలు తిరస్కరిస్తారని,కేంద్ర ప్రభుత్వం నిజంగా మహిళల పక్షాన ఉందని నిరూపించాలంటే, తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఎఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళను సమీకరించి ఆందోళన, పోరాటలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు మైదం పద్మ, గణిపాక బిందు, బెజ్జంకి పుష్ప, కాకి కోమల, పిట్టల పద్మ, లక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.

# 20 నుండి 26 వరకు వెల్ఫేర్ వీక్ కార్యక్రమాన్ని నిర్వహించాలి

**-రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి రామకృష్ణ**

కామారెడ్డి , ఏప్రిల్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




ప్రజపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఈ నెల 20 నుండి 26 వరకు నిర్వహించనున్న "వెల్ఫేర్ వీక్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణ సూచించారు. శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో సి ఎస్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రం లోని అన్ని వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్‌లలో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ ఏడురోజుల ప్రత్యేక డ్రైవ్ లో ముఖ్యంగా కిచెన్, శానిటేషన్ సదుపాయాల మెరుగుదల, హాస్టల్ విద్యార్థుల కోసం టాలెంట్ ఫెస్ట్ నిర్వహణ, అవసరమైన మైనర్ రిపేర్స్ చేపట్టడం వంటి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పేరెంట్స్-టీచర్ మీటింగ్స్ నిర్వహించి, విద్యార్థుల అభివృద్ధిపై చర్చించాల్సిందిగా సూచించారు. విద్యార్థుల నైపుణ్యాల పెంపుకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌లు, సమ్మర్ క్యాంప్‌లు, స్పోర్ట్స్, గేమ్స్, ఆర్ట్ & క్రాఫ్ట్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే "బడి బాట" కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెల్ఫేర్ వీక్ సందర్భంగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, సౌకర్యాల మెరుగుదల, శ్రేయస్సు లక్ష్యంగా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మేడంమోహన్ ఆర్డీఓలు గిరి, ప్రభాకర్, వెల్ఫేర్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యేకు భారత రాజ్యాంగ జ్ఞాపికను బహుకరణ



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 18:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల నేతలు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి భారత రాజ్యాంగాన్ని బహుకరించరు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ మహనీయుని జయంతిని ఇంత ఘనంగా జరిపినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు నాకు బహుజన నాయకులు జ్ఞాపికను అందించినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బహుజన సంఘాలు. బహుజన సంఘాల నేతలు పాల్గొన్నారు.

# పాపన్నపేటలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం



పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 18:(తెలంగాణ పత్రిక)

చట్ట సభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ల బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసినందుకు నిరసనగా పాపన్నపేటలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద భాజపా శ్రేణులు కాంగ్రెస్,మిత్రా పక్షాల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తున్న చారిత్రక మైన ఈ బిల్లును అడ్డుకోవడం సరికాదని,మహిళా సాధికారతకు కాంగ్రెస్ విధానం అడ్డంకిగా మారిందని వారు విమర్శించారు. భాజపా నాయకులు బికొండ రాములు, చంద్రన్న, కిష్టయ్య, భాగేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించాలి

**-రోజువారి వేతనం 400 రూపాయలు చెల్లించాలి**

**-సిపిఎం పార్టీ డిమాండ్**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం బూరుగుపల్లి గ్రామ ఉపాధి హామీ కూలీలను సిపిఎం పార్టీ పక్షాన కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. గత రెండు నెలల నుంచి ఈ బోయిన్పల్లి మండలంలో గ్రామాల ఉపాధి హామీ కూలీలకు వారు చేసిన పనికి సకాలంలో డబ్బులు వారి ఖాతాలో జమ చేయకపోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టుగా ఉపాధి హామీ కూలీలు గోడు వెళ్లి బుచ్చుకోవడంజరిగింది. ఉపాధి హామీ కూలీల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం లేకపోవడం వల్ల ఉపాధి హామీ కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే పని ప్రదేశంలో కూడా భద్రతపరంగా తాగునీటి సమస్య, టెంట్ సౌకర్యం, మెడికల్ కిట్టు సౌకర్యం లేకపోవడం వల్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో డబ్బులు చెల్లించి వారి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ పక్షాన పత్రిక ముఖంగా డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్ మండల సిపిఎం పార్టీ నాయకులు కుడుకల గిరిబాబు, మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత...అవగాహన

**-వాహనదారులకు హెల్మెట్ల తప్పనిసరి ధరించండి ఎస్సై శివకుమార్**

చండూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18



రోడ్డు భద్రతపై అవగాహనలో భాగంగా శనివారం చండూరు మున్సిపాలిటీలో స్థానిక బస్టాండ్ దగ్గర ఎస్సై శివకుమార్ ,ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు., ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ వాహనదారులకు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకరమని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రజలకు వాహనదారులకు అవగాహన కల్పించారు. రోడ్లు వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, హెల్మెట్, కారు సీట్ బెల్ట్ పెట్టుకుని, తమ ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఏడవ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్

-చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు పోషణ్ పక్వాడ
ఆటపాటలతో విద్య అంగన్‌వాడితో సాధ్యం



సూర్యాపేట, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 18

చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు పోషణ్ పక్వాడ కార్యక్రమమని ఏడవ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రం ఏడవ వార్డు ఎరుకల బజార్ అంగన్వాడీ స్కూల్ లో 8వ పోషణ్ పక్వాడ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్యతో చిన్నారుల్లో శారీరిక మానసిక అభివృద్ధి పెరుగుతుందన్నారు. ప్రతీ రోజు తీసుకునే ఆహారం స్థానంలో పోషకాలు మెండుగా ఉండే చిరుధాన్యాలు తీసుకోవడం వలన విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజ లవణాలు లభిస్తాయన్నారు. దీంతో రక్తవృద్ధి ఎదుగుదల, రోగనిరోధక శక్తి పెరుగడంతోపాటు జీవక్రియ మెరుగు పర్చడంతో శరీరం సమర్ధవంతగా పనిచేస్తుందన్నారు.గర్భధారణ దశ నుంచే తల్లులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రక్తహీనత లేకుండా పోషకాహారం తీసుకోవడం ద్వారా హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుకోవచ్చున్నారు. పుట్టిన మొదటి నెల నుంచి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించడం అత్యంత అవసరమన్నారు.చిన్నారులకు, కిశోర బాలికలకు పౌష్టికాహారం తీసుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ నరసింహారావు, సిడిపిఓ సుబ్బలక్ష్మి, సూపర్వైజర్ గోనె నాగమణి, అంగన్వాడి టీచర్లు తంతెనపల్లి సుజాత, అంజమ్మ విజయలక్ష్మి, రెహమున్నిసా బేగం, రాజ్యలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## పోడు భూములు, ఇతర రైతు సంబంధిత సమస్యల పై సంబంధిత అధికారులతో సమీక్షా నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి , ఏప్రిల్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

చైర్మన్ శ్రీ కోదండరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో నిర్వహించిన తెలంగాణ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ సమావేశంలో అన్ని కమిషన్ సభ్యులు, గిరిజన రైతు నాయకులు, జిల్లా అధికారులు (ఆర్డీఓ ఎల్లారెడ్డి, ఎఫ్‌డీఓ కామారెడ్డి, ఎస్‌ఈ ఎన్‌పీడీసీఎల్, డీటీడీఓ) పాల్గొన్నారు. ఆ సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పోడు రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే భూ రికార్డుల లోపాలు, సర్వే సమస్యలు, సరిహద్దు వివాదాల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులకు సౌకర్యాలు మెరుగుపరచడం, అభివృద్ధి పనులకు ఆటంకాలు లేకుండా చూడడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓలు గిరి, ప్రభాకర్, డిఆర్డిఓ ఫారెస్ట్, ఎలక్ట్రిసిటీ, వ్యవసాయం, తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు ఎన్నికల బందోబస్త్ నేపథ్యంలో హోంగార్డులకు మెడికల్ కిట్లు, డ్రై ఫ్రూట్స్ పంపిణి

-ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి
-మెదక్ జిల్లా ఎస్పీ.డి.వి.శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 18 ఏప్రిల్



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా నుండి విధులకు వెళ్తున్న 18 మంది హోంగార్డ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ మెడికల్ కిట్లు, డ్రైఫ్రూట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల విధులు అత్యంత బాధ్యతతో కూడుకున్నవని, విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డియస్పి లు సుభాష్ చంద్ర బోస్, రంగా నాథ్, సీఐ లు సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఆర్ఐ శైలందర్, రామకృష్ణ, ఆర్ఎసై నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ రక్షణగా హెల్మెట్ ధరించడం వారి బాధ్యత ఏఎస్పీ చైతన్య రెడ్డి



-ఈ క్రమంలో సుమారు 300 హెల్మెట్లు ఏఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

భిక్కనూరు ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో గల ఎస్వీ ఫంక్షన్ హాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు అర్రైవ్అలైవ్ అనే కార్యక్రమం మండల కేంద్రంలో శనివారం,18 గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు, ఈ క్రమంలో పోలీస్ కళాబృందంచేత రోడ్ యాక్సిడెంట్ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,ఏఎస్పి చైతన్యరెడ్డి పాల్గొన్నారు,అనంతరం ఏఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల నీప్రాణ రక్షణ మీకుటుంబ రక్షణ ముఖ్యమని తెలిపారు,అదేవిధంగా మద్యం తాగి వాహనం నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు బలి తీసుకోవడం అత్యంత దారుణమని వ్యాఖ్యానించారు, మద్యం మత్తులో వాహనం నడిపే వ్యక్తి ఉన్మాది కంటే ప్రమాదకరమని ఇటువంటి ధోరణి వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు, ప్రభుత్వం జాతీయ రహదారిపై ప్రతి 30 కిలోమీటర్ల ఒక ట్రామా కేర్ సెంటర్, ప్రతి 10 కిలోమీటర్లుకు ఒక అధునాతన నిఘ కెమెరాలు ఏర్పాటు చేశారు అని ఈసందర్భంగా తెలిపారు, ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ లను ఉద్దేశించి ప్రతి గ్రామంలో ప్రతి పౌరుడు యువకులు ముందుకు వచ్చి కుటుంబ రక్షణ కోసం వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉంటామని ప్రతిజ్ఞ చేసి గ్రామ ఐక్యమత్యంతో గ్రామం ముందుకొచ్చినట్లయితే రాష్ట్రంలో కామారెడ్డి జిల్లా ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు, ఈసందర్భంగా భిక్కనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతు పోలీసులు విధించిన చాలాన్లు కేవలం బాధ్యతను గుర్తు చేయడాని అని హితవుపలికారు అనంతరం ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతు వాహనదారులు వారి ఇంటి నుండి బయలుదేరే ముందు కుటుంబాన్ని గుర్తించుకొని తప్పనిసరిగా హెల్మెట్ తీసుకొని బయలుదేరాలని పేర్కొన్నారు, అనంతరం గ్రంథాలయ సంస్థ చైర్మన్



చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతు ప్రజల సంక్షేమం కోసం వారి రక్షణకు అత్యంత ప్రాధాన్యత చేకూర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం డిజిపి శతవిధాల ప్రయత్నం చేస్తుంది ఈసందర్భంగా కొనియాడారు, ప్రభుత్వం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ బాధ్యతగా హెల్మెట్ ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో ఎం.ఎస్.ఎన్ ఫార్మ సంస్థ తమ సామాజిక బాధ్యత సి.ఎస్.ఆర్ కింద ఆర్థిక సహకారాన్ని అందించింది,సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ పరిశ్రమ లోపల పాటించే బాధ్యతను రహదారులపై కూడా పాటించాలని కోరారు,ఈ కార్యక్రమంలో భిక్కనూరు గ్రామ సర్పంచ్ బల్యాల రేఖా సుదర్శన్,వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జరిమానా కాదు... మీ ప్రాణ రక్షణ

-హెల్మెట్ ధరించండి..సురక్షితంగా ఇంటికి చేరండి.
-"ఇంటికి చేరాలి..." అనే షార్ట్ ఫిల్మ్
-ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) 18 ఏప్రిల్





రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు యువతలో రహదారి భద్రతపై సరైన అవగాహన కల్పించడం లక్ష్యంగా, మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "99 రోజుల కార్యక్రమం -- సురక్షిత ప్రయాణం (Arrive Alive)" కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా, Project ABC 3.0 కింద రూపొందించిన "ఇంటికి చేరాలి..." అనే షార్ట్ ఫిల్మ్‌ను ఈ రోజు జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ షార్ట్ ఫిల్మ్ ద్వారా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ప్రజలకు ముఖ్యంగా యువతకు ఒక స్పష్టమైన సందేశాన్ని అందించారు. హెల్మెట్ ధరించడం ఒక ఎంపిక కాదు అది ప్రాణ రక్షణకు అవసరం అని ప్రస్తుతం చాలా మంది యువత ట్రాఫిక్ నియమాలను నిర్లక్ష్యం చేస్తూ, పోలీస్ విధించే జరిమానాలను ప్రతికూలంగా భావిస్తున్నారు. అయితే, ఈ చిత్రం ద్వారా పోలీసులు విధించే జరిమానాలు శిక్ష కోసం కాకుండా, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తీసుకునే రక్షణ చర్యలేనని స్పష్టంగా తెలియజేయబడింది. ఈ వీడియో ముఖ్యంగా యువత ఆలోచన విధానంలో మార్పు తీసుకురావడం లక్ష్యంగా రూపొందించబడింది. ఒక చిన్న నిర్లక్ష్యం జీవితాంతం బాధకు దారి తీస్తుందని, హెల్మెట్ ధరించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడుకోవచ్చని ఈ చిత్రం బలంగా తెలియజేస్తుంది. ఈ షార్ట్ ఫిల్మ్‌లో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ (WDCW) సిబ్బంది మరియు ఉమ్మడి జిల్లా చీ 6 స్టాఫ్ రిపోర్టర్ మధు స్వయంగా నటించి, సామాజిక బాధ్యతను ప్రతిబింబించారు. కాన్సెప్ట్, స్క్రిప్ట్, ఎడిటింగ్ కూరపాటి సునీత రాకేష్ గారు చేయడం జరిగింది. జిల్లా ప్రజలందరూ, ముఖ్యంగా యువత, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి హెల్మెట్ ధరించడం ద్వారా సురక్షితంగా ఇంటికి చేరాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది అని ఎస్పి తెలిపారు.

# సీతానగరంలో గ్రామసభ





-ముఖ్య అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

పెద్ద గూడూరుమండలఏప్రిల్18.(తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని సీతానగరంలో ప్రజాపాలనలో భాగంగా, శనివారం రోజున సీతానగరంలో, గ్రామసభను ఆ గ్రామ సర్పంచ్ వాంకుడోత్ మంగీలాల్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరైనారు. ఈ సమావేశం లో ఆ గ్రామ ప్రజలు వారి గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందులో భూపతి పేట నుండి భీమునిపాదం వరకు బీటి డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ఆశ్రమ ఉన్నత పాఠశాల నుండి ఊరు చివరి వరకు, మామూలు సైడ్ డ్రైనేజీ కాకుండా, భారీ విస్తీర్ణంతో కూడిన నాణ్యమైన, సైడ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఆశ్రమ పాఠశాల చుట్టూ శిథిలావస్థ లో ఉన్న ప్రహరీ గోడ స్థానంలో, నూతనంగా ఎత్తైన ప్రహరీ గోడను నిర్మించాలని, కొత్తకుంట చెరువు తూములను, అదేవిధంగా చెరువు కట్ట ఎత్తును కూడా పునర్మించాలని, సీతానగరం వ్యవసాయ భూముల కు పట్టాలు ఇప్పించాలని, సీతానగరం గ్రామపంచాయతీకి 10 నుండి 20 సోలార్ లైట్ సిస్టం ఏర్పాటు చేయాలని, ఆదివారంపేట రెవిన్యూ గ్రామం కావడం చేత, సీతానగరం నుండి ఆదివారం పేటకు బీటీ రోడ్ నిర్మించాలని, సీతానగరంలో ఎన్నార్జియస్ ద్వారా పలు సిసి రోడ్లను నిర్మాణాలు చేపట్టాలని, కాలువల ద్వారా చెరువులకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని, లూజ్ కరెంటు లైన్ ల పునర్నిర్మాణం కోసం, దాదాపు 150 కరెంటు స్తంభాలు అవసరం ఉన్నాయని, అంతే కాకుండా బతుకమ్మ ఆడుటకు స్థల సేకరణ, గ్రావెల్ వేయుటకు ఏర్పాటు చేయాలని, ఈ గ్రామానికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా ఈ గ్రామంలో, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును, సన్న రేషన్ బియ్యం, గ్యాస్ ను 500 రూపాయలకే సిలిండర్ ను అర్హులకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ గృహాలను సమకూర్చాలని, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా, ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను ఈ సమస్యలను 15 నుండి నెల రోజుల గడువు లోపల పరిష్కరించాలని, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ముఖ్య మురళి నాయక్ ఆదేశాలను జారీ చేశారు. పూర్తయిన ఇందిరమ్మ గృహాల బిల్లులను ఎట్టి పరిస్థితుల్లో ఆఫీస్కి ఉపేక్షించేది లేదని, అదేవిధంగా ఈ వేసవికాలంలో భగీరథ వాటర్ గ్రిడ్ ద్వారా ప్రజలకు నీరును సకాలంలో అందించాలని, లేనియెడల వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి అయినా వెనుకాడే ప్రసక్తే లేదని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, జిల్లా, మండల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వాధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించనున్నా రోడ్డు భద్రతా చైతన్య రథం

-మెదక్‌లో రోడ్డు భద్రతా చైతన్య రథం ప్రారంభం
-ప్రతి ప్రయాణం సురక్షితం కావాలి
-మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్





మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 18 ఏప్రిల్

రోడ్డు ప్రమాదాల నివారణకు మెదక్ జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభించిన చైతన్య రథం జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించనుందని, ముఖ్యంగా జనసంచారం అధికంగా ఉండే జంక్షన్‌లు, బస్టాండ్లు, మార్కెట్ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారని, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటడం, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించడం, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై ప్రజలకు వివరణ ఇవ్వనున్నారు. అదే సమయంలో సెల్‌ఫోన్‌తో డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణం, ఓవర్‌లోడింగ్ వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని పూర్తిగా కూదుపేసే ప్రమాదమని పేర్కొన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం ప్రాణరక్షణకు అత్యవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. అవగాహనతో పాటు నియమాల అమలులో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎఆర్ డియస్పి రంగా నాథ్, సీఐ లు మహేష్, జర్జ్, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఆర్ఐ లు శైలందర్, రామకృష్ణ, ఎసై లు, సిబ్బంది పాల్గొన్నారు.

# దోమకొండలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రూ.1 కోటి విరాళం

-భూమి పూజ నిర్వహణ

కామారెడ్డి ,ఏప్రిల్ 18, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రం లోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల అభివృద్ధికి ప్రముఖ వ్యాపారి పబ్బ విజయ్ కుమార్ ముందుకు వచ్చారు. తన సొంత నిధుల నుండి రూ.1 కోటి వ్యయంతో పాఠశాల భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ నిధులతో పాఠశాలలో ఆధునిక సదుపాయాలతో కొత్త తరగతి గదులు నిర్మించి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తామని విజయ్ కుమార్ తెలిపారు. తాను చదువుకున్న ఈ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులను తన తల్లిదండ్రులు పబ్బ రుక్కమ్మ -- బలరామయ్యల జ్ఞాపకార్థం చేపడుతున్నట్లు చెప్పారు. పాఠశాలలో ప్రస్తుతం గదుల కొరత తీవ్రంగా ఉందని, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విజయ్ కుమార్ తీసుకున్న నిర్ణయం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. అలాగే, గ్రామ అభివృద్ధికి సంబంధించి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రవాస గ్రామస్థులను ఒకచోట చేర్చి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రామంలోని పాఠశాలలు, కోట ప్రాంతం, ఇతర మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం గ్రామంలో విద్యాభివృద్ధికి కొత్త దిశగా నిలిచిందని ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కామారెడ్డి డీఈవో రాజు, గ్రామ సర్పంచ్ ఐరేని నర్సయ్య, మాజీ జడ్పిటిసి తిరుమల్ గౌడ్, డి ఇ ఓ రాజు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ ప్రవీణ్ కుమార్ , తాసిల్దార్ సుధాకర్ , ఎంఈఓ విజయ్ కుమార్ ,ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, వార్డు సభ్యులు, నాయకులు, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొని దాతను అభినందించారు.

# సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, తెలంగాణ పత్రిక





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలు, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మతు పనులను చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని సీఎస్ సూచించారు. ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తాం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంక్షేమ వారాన్ని నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు ప్రత్యేక అధికారులుగా మండల, జిల్లా అధికారులను ఇప్పటికే నియమించామని, వారు రోజు తమ పరిధిలోని విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం చేసి, పరిసరాలు పరిశీలించి.. నివేదిక అందిస్తున్నారని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఇప్పటికే పారిశుధ్య పనులు, ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించామని, అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించామని, డ్రైవర్లకు కంటి పరీక్షలు, సీపీఆర్, ప్రాథమిక చికిత్స పై అవగాహన, శిక్షణ ఇప్పించామని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మతు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పీడీ హౌసింగ్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ గీత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్" ప్రచారంలో రహదారి భద్రతపై అవగాహన

-హెల్మెట్ సీట్ బెల్ట్ ప్రాముఖ్యతపై ప్రత్యక్ష ప్రదర్శన
-ప్రమాద సమయంలో ప్రాణరక్షణపై సీపీఆర్ డెమో
-ట్రాఫిక్ నియమాలు వేగ పరిమితులపై అవగాహనపరిచిన పరకాల ఏసీపీ సతీష్ బాబు

ఆత్మకూరు, ఏప్రిల్ 18:)తెలంగాణ పత్రిక):



రహదారి ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన "అరైవ్ అలైవ్" ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం ఆత్మకూరు కేంద్రంలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆత్మకూరు పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి పరకాల ఏసిపి సతీష్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపితే, సీట్ బెల్ట్ లేకుండా కార్లు నడిపితే ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి తీవ్ర పరిణామాలు ఎదురవుతాయో ప్రత్యక్ష ప్రదర్శన (లైవ్ డెమో) ద్వారా ప్రజలకు వివరించారు. రహదారి ప్రమాదాల సమయంలో ప్రాణాలను ఎలా కాపాడాలో తెలియజేస్తూ అత్యవసర పరిస్థితుల్లో చేయాల్సిన ప్రాథమిక చికిత్స విధానాలపై 108 అంబులెన్స్ వైద్యుడి సహాయంతో సీపీఆర్ (గుండె పునరుద్ధరణ పద్ధతి) ప్రదర్శన కూడా నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఐదు హెల్మెట్లను పంపిణీ చేశారు. అలాగే జాతీయ రహదారి 163 పై రహదారి భద్రతను ప్రోత్సహించే రెండు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించడం తప్పనిసరి అనే సందేశంతో ర్యాలీ నిర్వహించగా, పరకాల ఏసిపి సతీష్ బాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రహదారి నియమాలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రమాదంలో ఉన్నవారిని రక్షించే వారికి ప్రభుత్వం అందించే "రహవీర్ రివార్డు పథకం" గురించి వివరించారు అదనంగా ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, వేగ పరిమితులను గౌరవించడం, పాఠశాల బస్సుల భద్రత, డ్రైవర్లలో బాధ్యతాయుతమైన ప్రవర్తన, పాఠశాల ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ సంతోష్, ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు , వాహనదారులు పాల్గొన్నారు.

## సంతోత్సవంతో ముగిసిన ఉప్పల మల్లన్న జాతర



దేవరుప్పుల, ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రమైన దేవరుప్పుల ఉప్పల మల్లన్న దేవాలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఉత్సవాలు శనివారం వసంతోత్సవంతో ముగిసాయి. ఈనెల 15న ప్రారంభమైన మల్లికార్జున స్వామి ఉత్సవాలు ధ్వజారోహణం, బసవ ముద్ద, స్వామివారి శావ తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. 16న స్వామి వారి ఊరేగింపు, ఎదురు కోళ్లు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ గా జరిగింది. కళ్యాణ మహోత్సవాన్ని అనేక మంది భక్తులు హాజరై తిలకించి పులకించిపోయారు. 17న గణపతి పూజ, పుణ్యావాచనం, పంచగవ్యం, రుద్రాభిషేకం, స్థాపితదేవత హవనం, రుద్ర హవనం, గ్రామ బలిహరణం, పూర్ణాహుతి, సదస్యం, స్వామివారి ఆలయం చుట్టూ బండ్లు తిరుగుట, తీర్థ ప్రసాద వినియోగం, మల్లికార్జునుడి దేవాలయం నుండి కామారెడ్డి గూడెం హనుమాన్ గుడి వరకు స్వామివారి సేవ, ఊరేగింపు తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు అయిన 18న శనివారం ధోపోత్సవం, అగ్నిగుండాలు, ఏకాంత సేవలు, వసంతోత్సవం, రుత్విక్ సన్మానం కార్యక్రమాలు నిర్వహించారు. ఇటి కార్యక్రమాలను గ్రామంలోని భక్తులతో పాటు చుట్టుపక్క గ్రామాల నుంచి అనేకమంది భక్తులు పాల్గొని పునీతులయ్యారు. కార్యక్రమాలను ఆలయ పూజారి పెద్దాపురం వెంకటేశ్వర శర్మ నిర్వహించగా గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పద్మశాలీలు, గ్రామ పెద్దలు, ముఖ్యులు స్వామివారి సేవలో పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ఈసీ మెంబర్ సన్మానించిన మాజీ జడ్పీటీసీ తిరుమల గౌడ్



కామారెడ్డి,ఏప్రిల్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడుగా ఘాజి ని ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి. కాంగ్రెస్ నాయకుడు గంగాధర్. పట్టణ అధ్యక్షుడు మధు. బీసీ నాయకులు పిన్నెం రామచంద్రం. రాజు తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ముగిసిన మండల స్థాయి కేసీఆర్ 2026 క్రికెట్ కప్ పోటీలు

-హాజరైన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య యువ నాయకులు కొండూరి సంకేతరావు




గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలో నిర్వహించిన "కెసిఆర్ కప్ 2026" ఫైనల్ మ్యాచ్‌లో గంభీరావుపేట టైటన్స్(ఎంపీటీసీ 3) విజేతగా నిలిచింది. గంభీరావుపేట ఈగల్స్ (ఎంపీటీసీ1) రన్నర్‌గా నిలిచింది విజేత జట్టుకు రూ.50,000 నగదు బహుమతి రన్నర్ జట్టుకు రూ.20,000 నగదు బహుమతి అందజేశారు. అలాగే "మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్" అవార్డు విజేతకు రూ.5,000 నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కొండూరి సాంకేత్ రావు మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి గండ్యడపు రాజు స్థానిక ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి తోపాటు మండల బిఆర్ఎస్ సభ్యులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దృశ్యం


రాజేంద్రనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 18,తెలంగాణ పత్రిక.



మహిళా అదృశ్యమైన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి తండాకు చెందిన కొర్ర శాంతి శివకుమార్ దంపతులు ఈనెల 10వ తేదీన కుటుంబ విషయంలో ఒకరితో ఒకరు గొడవపడ్డారు . అదే రోజు ఉదయం శివకుమార్ పనిమీద బయటికి వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా శాంతి ఇంట్లో కనిపించకపోవడంతో ఇరుగుపొరుగు వారిని సంప్రదించినా చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో శనివారం నాడు పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి



-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ విద్యార్థులకు సంబంధించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్యా విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని సూచించారు. వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టడంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి వసతులపై చర్చించాలని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు జిల్లాలో సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుద్ధ్యం, మరమ్మత్తు పనులు చేపడతామని, విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించడంతో పాటు వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తామని తెలిపారు. రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ జనగణన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వయంగా ఆన్‌లైన్ నమోదు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) చేసుకునే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడనున్నందున అవసరమైన సాంకేతిక సదుపాయాలు కల్పించి, ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రవీంద్రనాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను తెలంగాణ సెక్రటేరియట్ లోకి వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు






ఖమ్మం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18

ఖమ్మం నగరం: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్) రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు తెలంగాణ వ్యాప్తంగా వందల మంది ఉద్యమ కారులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెర వేర్చాలని హైదరాబాద్ సెక్రెటరీ భవనం ముట్టడి లో భాగంగా ఖమ్మం నుండి ఉద్యమకారులు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి. కృష్ణారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని రెండు నెలల్లో అమలు చేయాలని గౌరవ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది ఈ నెల 23వ తారీకు రెండు నెలల గడువు ముగుస్తున్నది ప్రిన్సిపల్ సెక్రటరీ కి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన తెలంగాణ ఉద్యమ కారులను అరెస్టు చేయడని తీవ్రంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు ఖండించారు తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను తెలంగాణ సెక్రటేరియట్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. అరెస్టు చేసి వివిధ స్టేషన్లో పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే తెలంగాణ ఉద్యమకారుల కు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఐడెంటి కార్డు ఇవ్వాలి. ఉద్యమకారులకు ప్రతినెల స్వతంత్ర సమరయోధులకు ఇస్తున్నట్లు 25 వేల పెన్షన్ ఇవ్వాలి. తెలంగాణ ఉద్యమకారులకు నివాసయోగ్యమైన 250 గజాల స్థలం, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. ప్రభుత్వము చట్టబద్ధత కలిగిన కమిటీని ఏర్పాటు చేయాలి హైదరాబాదులో తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ భవన్ నిర్మాణం కొరకు రెండెకరాల భూమి, 50 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు బచ్చుల పద్మాచారి, పగడాల నరేందర్, లింగానబోయిన సతీష్, బత్తిన మధు గౌడ్, నెలవెల్లి వెంకటేశ్వరావు, భుక్య శ్రీనివాస్ నాయక్, కొండ్రు రజనీకాంత్, అజ్మీరావీరన్న, బానోతు రాంబాబు, గొట్టిపర్తి శ్రీనివాస్, మోత్కురి వెంకటాచారి, అశోక్ సింగ్, గాజుల రవి, ఎస్ కే యాకూబ్, గాలి రాము, ఇనుప శీను, కొట్టే ఉపేందర్, ఇనుప సుందర్రావు, పసుపులేటి శ్రీనివాస్, రాజు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ & డైమండ్స్ షో రూమ్ లో ఆర్టిస్ట్రీ ఎగ్జిబిషన్ ప్రారంభం




ఖమ్మం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18

ఖమ్మం మలబార్ గోల్డ్ & డైమండ్స్ షో రూమ్ లో ఆర్టిస్ట్రీ ఎగ్జిబిషన్ ను మేయర్ పునుకొల్లు నీరజ , కార్పొరేటర్ శ్రావణి సుధాకర్ , డాక్టర్ రాధిక , డాక్టర్ కూరపాటి ప్రీతి మరియు కస్టమర్ అంచుమల్ల స్వర్ణ , శ్రావ్య లు ప్రారంభించారు . ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ & డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం “మైన్” ధ్రువీకరించిన వజ్రాభరణాలు , వివాహం మరియు పార్టీ సంబరాల కోసం, “ఎరా” అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, “ప్రెష్యా” జాతిరత్నాభరణాల సముదాయం, “ఎత్నిక్స్” హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు , “జోల్” అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకునే విధంగా ఉన్నాయన్నారు . “డివైన్” భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం “స్టార్లెట్” పిల్లల ఆభరణాలు సమకూర్చారు . ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ & డైమండ్స్ ఖమ్మంలో 17 ఏప్రిల్ నుండి 20 ఏప్రిల్ వరకు ఆర్టిస్ట్రీ ఎగ్జిబిషన్ షో ప్రదర్శించబడతాయన్నారు . మలబార్ గోల్డ్ & డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 12 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది . ఖచ్చితమైన తయారీ ధర , రాళ్ల బరువు , నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి , ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ , పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు , వజ్రాభరణాల మార్పిడి పై 100 శాతం విలువ , నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హుయిడ్ (HUID) బంగారం , అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ , నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్ , జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ ఎం.విష్ణు , అసిస్టెంట్ స్టోర్ హెడ్ నిహాద్ , స్టోర్ మేనేజర్ కిషన్ రావు , అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ విష్ణు , విజయ్ , మార్కెటింగ్ ఇంచార్జి రుద్ర రామకృష్ణ పాల్గొన్నారు .

## హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ



రాయికల్ మండలఏప్రిల్ 18(తెలంగాణ పత్రిక):

హిందూ సమ్మేళన కరపత్రాన్ని జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని నాగారం ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం రోజున హిందూ సమ్మేళన సమితి గౌరవాధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ కట్కం రవి అధ్యక్షులు ఎనుగందుల రమేష్ ప్రధాన కార్యదర్శి దాసరి గంగాధర్ మరియు కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. స్థానిక శిశు మందిర్ లో ఏప్రిల్ 28 మంగళవారం నాడు సాయంత్రం 5 :30 గంటల నుండి ఆధ్యాత్మిక మహోత్సవ కార్యక్రమం జరుపుతున్నట్లు హిందూ సమ్మేళన కార్యక్రమానికి భగవద్గీత ప్రచారకులు శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ స్వామివారు అనుగ్రహం భాషణం చేస్తారని, తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణ రెడ్డి లు సనాతన ధర్మం గూర్చి మార్గదర్శనం చేస్తారని, అలాగే శ్రీగోపూజ, సామూహిక శ్రీహనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుందని తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా సకుటుంబ సపరివార సమేతంగా తరలిరావాలని కోరారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ వ్యవస్థ కలదని వేలాదిగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి బాధ్యులు తెలిపారు.

## రెండు లక్షల 50 వేల ఎల్ఓసి అందజేసిన పిసిసి కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి, ఏప్రిల్ 18, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో శనివారం కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండల్ ఘనపూర్ గ్రామానికి చెందిన లోయపలి లక్ష్మి కుటుంబానికి 2,50,000 ఎల్ఓసి నీ టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు మాచరెడ్డి మండల్, ఘన్పూర్ గ్రామానికి చెందిన లోయపల్లి లక్ష్మి గత ఆరు నెలలుగా గుండె నొప్పితో బాధపడుతున్నాడు ఆ విషయం కాంగ్రెస్ యూత్ నాయకులు రాజశేఖర్,టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తేవగా వెంటనే స్పందించి ఆపరేషన్ నిమిత్తం కోసం రెండు లక్షల 50 వేల రూపాయల చెక్ అందజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ యూత్ నాయకులు, రాజశేఖర్, రాహుల్, ఉన్నారు.

## పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణా తరగతులు ప్రభుత్వ పాలిటెక్నిక్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 18

పాలిసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలబాలికలకు తెలియజేయునది ఏమనగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నాయని కళాశాల ప్రధానాచార్యులు బండి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మే నెల 13వ తేదీన పాలిసెట్ ప్రవేశ పరీక్ష జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు పరీక్షకు సమగ్రంగా సిద్ధం కావడానికి ఈ శిక్షణా తరగతులు ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. అందువల్ల ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. శిక్షణా తరగతులు ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.15 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. పూర్తి వివరాలకు 7989103692 నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## గోదావరి లో దూకి యువకుడి మృతి



ముధోల్: 18ఏప్రిల్(తెలంగాణ ఎక్స్ ప్రెస్)

ముధోల్ మండలంలోని చించాల గ్రామానికి చెందిన గట్టు పల్లి రంజిత్ (36) అనే యువకుడు గోదావరి నదిలో దూకి మృతి చెందాడు.కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 15వ తేదీన ఇంటి నుండి బంధువుల శుభకార్యం ఉందని వెళ్ళాడు. రెండు రోజులైన ఇంటికి రాకపోవడంతో ఆచూకీ కోసం బంధువులు,మిత్రుల ఇళ్ల లో గాలించారు. దీంతో ఈ నెల 17వ తేదీన ముధోల్ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసుగా ఫిర్యాదు చేశారు. శనివారం గోదావరి నదిలో శవమై తేలాడు. మృతికి గల కారణాలు తెలియరాలేదు. మృతుడు రంజిత్ నిజామాబాద్ జిల్లాలోని డిచ్ పల్లి ఐసిడిఎస్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ లో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేసేవాడు. రంజిత్ మృతి చెందడంతో తోటి స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143